

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 12 | జూలై | 2025 | పేజీలు : 20


## గోదావరి ప్రవాహానికి నీట మునిగిన

# రహదారులు

### రోడ్లను బ్లాక్ చేసిన అధికారులు



వాజేడు జూలై 11 మేజర్ న్యూస్ సూర్య; ములుగు జిల్లా వాజేడు మండలంలోని పలు రహదారులు నీటమునిగాయి ఇటీవల గోదావరి పొంగి ప్రవహిస్తుండడంతో టేకులగూడెం 163 జాతీయ రహదారి ,వాజేడు నుండి గుమ్మడిదొడ్డి మధ్య రోడ్డు, ఏడ్జెర్లపల్లి మిగతా 2లో..



## సమ్మక్క సారలమ్మ కీర్తి ప్రతిష్టలను

# ప్రపంచానికి తెలియజేసేలా ఏర్పాట్లు

### ఆదివాసీల సాంప్రదాయాలు దెబ్బ తినకుండా కృషి చేస్తాం

### జాతర భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటాం

### రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క,

తాడ్వాయి జూలై 11మేజర్ న్యూస్ సూర్య ... వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేస్తామని,ఆదివాసి సాంప్రదాయాలు దెబ్బ తినకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి మిగతా 2లో..






## నేర విచారణలో ఫోరెన్సిక్ విభాగం కీలకం

### -ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబా

2 లో

### వరుణ దేవుడు కరుణించాలని

## వనభోజనాలకు తరలిన కాట్రపల్లి గ్రామస్తులు

### దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మహిళలు



## మందు పాతర పేలుడు ఘటనలో గాయపడ్డ సోయం కామయ్య మృతి

2 లో



# సమ్మక్క సారలమ్మ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి తెలియజేసేలా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి..

అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ లతో కలిసి తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి గిరిజన సాంప్రదాయం ప్రకారం పూజారులు డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సమ్మక్క సారలమ్మలకు పసుపు, కుంకుమ, సీరె,సారే పూలు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న గణ కీర్తిలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. వేల సంవత్సరాల పాటు నిలిచిపోయేలా సమ్మక్క సారలమ్మ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఇప్పటికే జాతరలో శ్వాశత పనులు జరుగుతుండగా మరో 112 కోట్ల రూపాయలతో సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వానికి అంచనాలు తయారు





చేసి నివేదిక సమర్పించడం జరిగిందని అన్నారు. మేడారం మహా జాతరను విజయవంతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ,జాతరకు కావలసిన నిధులను వెంటనే మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.క్యూ లైన్ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, జాతర విజయవంతానికి జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో సమన్వయంగా ముందుకు సాగాలని సూచించారు. జంపన్న వాగుపై ఇరువైపులా భక్తులు సేద తీరడానికి అహాలదకరంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, గిరిజన పూజారుల సాంప్రదాయానికి విగాథ కలగకుండా పూజార్ల ఆలోచన విధానంతోనే ముందుకు సాగుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## మందు పాతర పేలుడు ఘటనలో గాయపడ్డ సోయం కామయ్య మృతి



వెంకటాపురంనూగూరు, జూలై 11, సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని ముకునూరుపాలెం గ్రామానికి చెందిన గిరిజను డు సోయం కామయ్య (45) ఈ నెల 4న వెదురు కోసం కర్రెగుట్టల అటవీ ప్రాంతా నికి వెళ్లగా, మావోయిస్టులు అమర్చిన ప్రషర్ బాంబుపై కాలు పడింది. పేలుడులో తీవ్రంగా గాయ గాయాల పాలై హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కామయ్య మృతితో ముకునూరు పాలెంగ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

## వరుణ దేవుడు కరుణించాలని వనభోజనాలకు తరలిన కాట్రపల్లి గ్రామస్తులు

### దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మహిళలు



రాయపర్తి జులై 11 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని అన్ని గ్రామాలలో వర్షాలు కురవక వ్యవసాయ పనులు లేక గ్రామాలలో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు పత్తి మొక్కజొన్న పెసర కందులు విత్తనాలు వేసినప్పటికీ వర్షాలు లేక అట్టి పంటలు ఎండిపోతున్నాయి ఇప్పటికే రోహిణి మృగశిర ఆరుద్ర బలమైన కార్తులలో వర్షాలు అసలే పడలేదు దీంతో గ్రామాలలో పనులు లేక రైతన్నలు వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు దీంతో వరుణదేవుడు కరుణించాలని వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు మత్తలు దూకి పంటలు బాగా పండి అందరూ సుఖ సంతోషాలతోఉండాలని వేడుకుంటూ మండలంలోని కాట్రపల్లి గ్రామస్తులు శుక్రవారం వనభోజనాలకు తరలి వెళ్లారు గ్రామంలో ఉన్న కట్ట మైసమ్మ దుర్గామాత శివాలయాలలో మహిళలు పూజలు చేశారు అనంతరం ఇంటి నుండి గంప నెత్తిన పెట్టుకొని మహిళలు అడవికి బయలుదేరారు అడవిలో వంటలు వండుకుని వరుణ దేవునికి భూమాతకు అడవి తల్లికి నైవేద్యం పెట్టి ముక్కులు సమర్పించుకున్నారు అనంతరం కుటుంబ సభ్యులతో వనభోజనాలను ఆరాగించారు ఇప్పటికైనా వర్షాలు కురిసి పాడిపంటలతో గ్రామాలు కళకళలాడాలని వరుణ దేవుడిని వేడుకున్నారు.



## గోదావరి ప్రవాహానికి నీట మునిగిన రహదారులు



మొదటి పేజీ తరువాయి..

నుండి బొమ్మనపల్లి మధ్య రోడ్డు, పేరూరు చంద్రుపట్ల మధ్య రోడ్డు బ్లాక్ చేసినట్లు వాజేడు తాసిల్దార్ శ్రీనివాస్ తెలియజేశారు గోదావరి ఉప్పంగి ప్రవహిస్తునడంతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అత్యవసరమైతే తమకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు గిరిధావర్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేయిస్తాం

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు



రఘునాథపల్లి జులై 11 మేజర్ న్యూస్ సూర్య:-రఘునాథపల్లి మండలంలోని కిలాషాపూర్ గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలను జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు శుక్రవారం సందర్శించారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషిచేసిన ప్రధానోపాధ్యాయుడు ఆలేటి యాదవ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందమును వారు చేసిన కృషిని అభినందించారుపాఠశాలకు కావలసిన అవసరాలను అడిగి. తెలుసుకున్నారు తల్లిదండ్రుల సహకారంతో నిర్మిస్తున్న తరగతి గదులను పరిశీలించి ప్రజల భాగస్వామ్యంను అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాలకు కావలసిన అవసరాలు,మూడు అదనపు తరగతి గదులు ప్రహరీ గోడ నిర్మాణము విద్యార్థుల సంఖ్యకు సరిపడిన టాయిలెట్స్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ఏర్పాటు చేయవలసిందిగా పాఠశాల ప్రదోపాధ్యాయులు మెమొరాండం అందజేశారు.ఈ సందర్భంగా మారుజోడు రాంబాబు మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థుల సౌకర్యార్థం సమస్యలను మాజీ ఉపముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జగదీశ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడుకోళ్ల రవిగౌడ్, మార్కెట్ డైరెక్టర్ తోటకూర రమేష్, మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, గొరిగే రవి,యూత్ అధ్యక్షులు మంగు రామకృష్ణ రంగు సంతోష్ గౌడ్, బండమీది కుమార్ మీసాల వీరన్న శాగా కుమార్ రాపాక కుమార్ కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## భూ భారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు

కాటారం, జులై 11, మేజర్ సూర్య న్యూస్: రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. కాటారం తాసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. మండలంలో జరుగుతున్న చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ పనులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూభారతి వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకొని ఎంతమందికి నోటీసులు జారీ చేశారని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి ఆగస్టు 15 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. మొత్తం మండలంలో 5610, భూ భారత్ దరఖాస్తులు వచ్చాయని, అందులో 412 మందికి దరఖాస్తు జారీ చేసినట్లు తాసిల్దార్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్ గౌడ్, ఆర్ ఐ వెంకన్న, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ కాళీ ప్రసాద్



గీసుగొండ జులై 11 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని విశ్వనా ధపురం గ్రామానికి చెందిన బాగాది ఉప్పలయ్య , నంద నాయక్ తండా గ్రామనికి చెందిన బాధవత్ చంద్రు ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలను పరకాల ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర నాయకులు డా.పగడాల కాళీప్రసాద్ పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చోక్కం శ్రీనివాస్ ,మండలప్రధాన కార్యదర్శులు కొంగర రవికుమార్,చల్లా రాజు,అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, తుమ్మనపల్లి శంకర్ రావు,బాలరాజు,జాన్ విక్రమ్, అరకట్ల ప్రవీణ్,రాజిరెడ్డి,గట్ల భిక్షపతి,కోటశివ,రమేష్ నాయక్,వటుకుల గోపి,గోనె ఐలు, సింగిరెడ్డి అనిల్,తిరుపతి రెడ్డి, శివ, ఆకుల వెంకన్న, శేఖర్, బూర్గుల యుగేందర్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేర విచారణలో ఫోరెన్సిక్ విభాగం కీలకం




### ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబా

వరంగల్ లీగల్: జులై 11: మేజర్ న్యూస్ (సూర్య) నేర విచారణ ప్రక్రియలో ఫోరెన్సిక్ విభాగం చాలా కీలకంగా పనిచేస్తుందని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి,న్యాయ సేవ సంస్థ చైర్మన్, వి.బి. నిర్మల గీతాంబా



అన్నారు.కాకతీయ మెడికల్ కాలేజీలో శుక్రవారం ఫోరెన్సిక్ అండ్ టాక్సికాలజీ వైద్యుల రెండు రోజుల రాష్ట్రస్థాయి సదస్సుకు వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ తో పాటు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టులలో జరిగే నేర విచారణ ప్రక్రియలో ఫోరెన్సిక్ అంశం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చిన్న చిన్న దొంగతనాలు మొదలుకొని హత్య వంటి ఘోరమైన నేరాలు జరిగినప్పుడు నిందితుల ఆచూకీ గుర్తించటానికి ఈ విభాగం ఉపయోగపడుతుందన్నారు. ఇటీవల గుజరాత్లో జరిగిన విమాన ప్రమాదంలో మృతులను డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తించి వారి కుటుంబ సభ్యులకి అందజేసిన ఉదంతాన్ని న్యాయమూర్తి గుర్తు చేశారు. ఫోరెన్సిక్ విభాగంలోని నిపుణులందరూ ఒకే వేదిక లో చర్చించుకునే అవకాశం, కాబట్టి కార్యక్రమం ఫలవంతం కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆకాంక్షించారు.అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మెడికల్ విభాగంలో ఫోరెన్సిక్, పాథాలజీ వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని, నేర విచారణలో ఫోరెన్సిక్ ఆధారాల ప్రధానమని, వైద్యపరమైన ఆధారాలను విశ్లేషించడంతో పాటు న్యాయ ప్రక్రియలో ఫోరెన్సిక్ వైద్యులు సహాయం చేస్తారని, అనుమానాస్పద మరణాలు, హత్యలు, ప్రమాదాలు, ఆత్మహత్యల వంటి సందర్భాల్లో ఫోరెన్సిక్ వైద్యులు పాత్ర గొప్పదని అన్నారు. ఫోరెన్సిక్ వైద్యుల సమస్యలను పార్లమెంట్ వేదికగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఏడాది ఫోరెన్సిక్ స్టేట్ కాన్ఫరెన్స్ నిర్వహించాలని తద్వారా ఏమైనా సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించుకోవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ సంధ్య , ఫోరెన్సిక్ వైద్యుల రాష్ట్ర అధ్యక్షులు అభిజిత్ సుబేదా, ఉస్మానియా హెచ్ ఓ డి శ్రీధరాచారి, గాంధీ హెచ్ ఓ డి కృపా సింగ్, ఇతర ఫోరెన్సిక్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆషాడం అమ్మవారికి చీరె సారెలు సమర్పణ

### పెద్ద ఎత్తున హాజరైన మహిళలు

ఏటూరునాగారం. జులై 11. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రం లో అషాడమాసం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో దుర్గా దేవి కి ఆషాడమాసం శుక్రవారం సందర్భంగా ఆలయంలో అమ్మవారి కి మహిళల భక్తులు చీరెలు, సారెలు,గాజులు, పూలు, ఒడి బియ్యం సమర్పించారు. ముందుగా బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు





నిర్వహించారు. అక్కడి నుంచి డీజే పాటలతో రామాలయంకు చేరుకొని అమ్మవారి సమర్పించిన అనంతరం కుంకుమ పూజలు నిర్వహించారు. దీంతో ఆలయం అమ్మవారి నామస్మరణ తో మార్మోగింది. అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ, అర్చకులు యల్లా ప్రగడ నాగేశ్వరరావు శర్మ, చైర్మన్ అలువాల శ్రీనివాస్, ఇర్సవడ్ల విశాల్, సంతోష్ , ఇర్సవడ్ల సంతోష్, చిత్తుబొత్తుల సదానందం, శివ, శశి పాల్గొన్నారు.







## కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

### బల్దియా ప్రధాన కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమీషనర్

### విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మలేరియా ఉద్యోగి నెల జీతం నిలుపుడలకు ఆదేశించిన కమిషనర్

వరంగల్ టౌన్, జూలై 11, మేజర్ న్యూస్ సూర్య: కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ, ఉద్యోగులు పనిచేసే వాతవరణాన్ని కల్పించాలని వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పాత భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్, మొదటి, 2వ, అంతస్తులలోని అన్ని విభాగాలను కమీషనర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డ్ ల గది, కంట్రోల్ రూమ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, మలేరియా. అకౌంట్, కంప్యూటర్, ఎస్టాబ్లిష్మెంట్ విభాగాలను పరిశీలించి ఆ యా విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది జాబ్ చార్ట్, ప్రగతిని అడిగి తెలుసు కున్నారు . ఆయా అంతస్తులోని పలు విభాగాలలో మరమ్మతులు నిర్వహించుటకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఆదనవు కమిషనర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా మలేరియా విభాగంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మలేరియా విభాగం ఉద్యోగిని గమనించిన కమిషనర్ వెంటనే అతని ఈ నెల జీతం మంజూరు చేయకూడదని అదనపు కమిషనర్ ను ఆదేశించారు. కమిషనర్ వెంట బల్దియా అదనపు కమీషనర్ జోనా, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఎం హెచ్ ఓ రాజేష్, పర్యవేక్షకులు ఆనంద్, రామకృష్ణ, దేవేందర్ , ఐటి మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.



# అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం




### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూలై 11, మేజర్ న్యూస్ సూర్య: అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వరంగల్ కలెక్టరేట్ లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా అనర్థాలకు కారణం అవుతుందన్నారు. ఈమేరకు జనాభా నియంత్ర నియంత్రణ అవశ్యకతను ప్రజలకు వివరించాలని తెలిపారు. జనాభా నియంత్రణ అదుపులో ఉండాలని, లేనిచో భావితరాలకు మౌలిక వసతులు, ఆరోగ్య రంగంపై ఒత్తిడి, విద్యా వనరులపై ప్రభావము ,ఉద్యోగ అవకాశాల కొరత ,లింగ అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు వస్తాయని తెలిపారు. వనరులు సరిపోక సమస్యలు ఉద్భవిస్తాయని అన్నారు. జనాభాను నియంత్రణలో ఉంచడానికి బాలికల విద్యను ప్రోత్సహించాలని, బాల్య వివాహాలను నిర్మూలించాలని ,గర్భ నిరోధక పద్ధతులపై అవగాహన కల్పించాలని అన్నారు. ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించాలని, సామాజిక అభిప్రాయాలను మార్చడానికి విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలలో జనాభా పెరుగుదల వలన వచ్చు సమస్యల పైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా జనాభా నియంత్రణలో కృషి చేసిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని సన్మానించడం, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించిన దంపతులకు వెయ్యి రూపాయల ప్రోత్సాహక బహుమతి కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.అనంతరం జనాభా పెరుగుదలను అరికట్టడానికి ప్రజల్లో అవగాహన కల్పనకు రూపొందించిన కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు.కార్యక్రమానికి ముందుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం ఈ సంవత్సరం థీమ్ 'శరీరము మరియు మనసు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరి అయిన సమయం' పురస్కరించుకొని ఎంజీఎం వరంగల్ నర్సింగ్ స్కూల్ వద్ద నుండి ఎంజీఎం సర్కిల్ వరకు నర్సింగ్ విద్యార్థులు ,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా ర్యాలీ నిర్వహించారు.డాక్టర్ బి సాంబశివరావు వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం జరుపు కోవడం 1989 జులై 11న మొదలైనదని తెలిపారు. ప్రపంచంలో ఇండియాలోనే జనాభా మొదటి స్థానంలో చేరుకున్నది, దానిని నియంత్రించడానికి వైద్య ఆరోగ్యశాఖ ప్రజలలో తాత్కాలికమైన , శాశ్వతమైన కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పిస్తామని అన్నారు . కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య ,ఆర్ఎంఓ డాక్టర్ శశి కుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ ఆచార్య , డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు ఆరోగ్యశాఖ సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు






# ప్రభుత్వ టీబీ, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రులను సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 11, మేజర్ న్యూస్ సూర్య: టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉన్న ప్రజలకు నిర్వహిస్తున్నటువంటి పరీక్షలలో భాగంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎక్స్ రే పరీక్షల తీరును అలాగే ఇంకా ఎక్కువ మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ టీబీ హాస్పిటల్ ను సందర్శించారు. ఆసుపత్రిలో ప్రతి రోజు ఎన్ని ఎక్స్ రే లు తీస్తున్నారు, ఇంకా ఎక్కువ చేయడానికి అవకాశం ఉందా, ఇప్పటి వరకు ఎన్ని ఎక్స్ రే లు తీశారని అని జిల్లా కలెక్టర్ ప్రశ్నించగా ప్రస్తుతం 30 నుంచి 40 వరకు తీస్తున్నామని, ఇప్పటి వరకు 220 తీశామని 90 నుండి





100 వరకు తీసే అవకాశం ఉందని తెలిపారు. కానీ ఒక్కరే రేడియోగ్రాఫర్ అందుబాటులో ఉన్నారని టీబీ ఆస్పత్రి సూప రింటెండెంట్ తెలుపగా , పీహెచ్సీలలో ఎక్కడైనా రేడియోగ్రాఫర్ ఉన్నట్లు యితే టీబీ ఆసుపత్రికి డిప్యూటీ చేయాలని డిఎంా వాచ్ఓని ఆదేశించారు. ఆసుపత్రిలోని ఓపి విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఉన్న డయాగ్నొస్టిక్ విభాగాన్ని సందర్శించి అక్కడ ఉన్న ఎక్స్ రే



మిషను ,అలాగే రోజువారి సామర్థ్యాన్ని ,అందుబా టులో ఉన్న టెక్నీషియన్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం టీబీ చికిత్స పొందుతున్నటువంటి వ్యాధిగ్రస్తులందరికీ ముందుగా ఒక నెల పోషకాహార కిట్ అందించాలని , మిగతా చికిత్స కాలంలో కూడా వారికి పోషకాహార కిట్ అందించే దిశగా ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ అప్పయ్య ,టీబీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు ,టీహబ్ మేనేజర్ కౌముది, తదితరులు పాల్గొన్నారు.

# 260 గిరిజన విద్యార్థులకు యూనిఫామ్ స్పోర్ట్స్ మెటీరియల్ మంత్రి సీతక్క చే అందజేత







ఏటూరునాగారం. జులై 11.మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామం లోని శుక్రవారం రోజున చింతలమూరి లో సి ఎస్ ఆర్ మద్దతుతో రాండ్స్టాడ్ స్పోర్టి ఫౌండేషన్ సహకారంతో దత్తత తీసుకున్న 9 ఆదివాసి గురుకుల పాఠశాలను విద్యా సంవత్సరం 2025–26 లో 260 మంది గిరిజన పిల్లలకు పాఠశాల యూనిఫాంలు, క్లాస్ రూమ్స్ ఫర్నిచర్, ల్యాప్ టాప్ పాఠశాల సంచులు, ఎడ్యుకేషనల్, స్పోరట్స్ మెటీరియల్స్, ట్రంక్ బాక్స్లు,ప్రథమ చికిత్స వస్తు సామగ్రి ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో పంపిణీ చేశారు.అంతకు ముందు విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్ భోజనం చేశారు. వన మహోత్సవంలో భాగంగా మంత్రి, కలెక్టర్ తో కలసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ అబ్దుల్ రహమాన్, రాండ్స్టాడ్ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు అఖిల్ , సయోధ్య, ఎన్ జి ఓ సంతోష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే క్షయవ్యాధి నివారణ




## - జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు

ములుగు రూరల్, జూలై 11 ( మేజర్ న్యూస్ సూర్య) : క్షయవ్యాధి వ్యాప్తిని అరికడుతూ నివారించాలంటే ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహణతోనే సాధ్యమవుతుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు. టిబి ముక్తుభారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహణ సమావేశానికి గోపాల్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడు క్షయ వ్యాధి నివారణలో భాగ స్వామిగా మారాలని, అప్పుడే ములుగు జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చడం సాధ్యమవుతుం దన్నారు. క్షయ వ్యాధి (టీబి) ఒక అంటువ్యాధి అని, దగ్గు, తుంపర్లు, గాలిమార్గం ద్వారా ఇది ఇతరులకు వేగంగా వ్యాపిస్తుందని తెలిపారు. దీని ప్రభావం అధికంగా వ్యాధినిరోధక శక్తి తగ్గినవారిపై కనిపిస్తుందని, అందుకే పోషకాహారాన్ని తీసుకోవడం, శారీరక శ్రమ చేయడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి సూచించారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు దగ్గునప్పుడు నోరు, ముక్కు మూసుకుని ఉండాలని, రుమాలు వాడాలని తెలియజేశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న అధునాతన మందులు క్రమపద్ధతిలో వాడితే టీబిని పూర్తిగా నయం చేయవచ్చని స్పష్టం చేశారు. గతంలో తంబాకు, దూమపానం, మద్యపాన వ్యసనాలు ఉన్నవారు టీబితో బాధపడే వారని, ఇప్పుడు హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు, 60 ఏళ్ల పైబడిన వృద్ధులు, పోషకాహార లోపం ఉన్నవారు టీబికి ఎక్కువగా గురయ్యే అవకాశమున్నట్లు తెలిపారు. అందువల్ల వారిని ముందస్తు పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాత - శిశు పోషకాహార ప్రోగ్రాం అధికారి శ్రీకాంత్, రాయినిగూడెం వైద్యాధికారి నాగ అనేశ్, కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, డిపి ఎంహెచ్వో సాంబయ్య, ఎస్ఓ స్వరూపరాణి, టీబీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సమ్మయ్య రాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీమంత్రి హరీష్ రావును కలిసిన బీఆర్ఎస్ నాయకురాలు నాగజ్యోతి



ములుగురూరల్, జూలై 11 ( మేజర్ న్యూస్ సూర్య) : మాజీ ఆర్థికశాఖ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావును బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ బడే నాగజ్యోతి ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాలోని తాజా రాజకీయ పరిస్థితులను ఆయన హరీష్ రావు తెలుసుకున్నారు. చుక్క రమేష్ ఆత్మహత్య కారణాలను గురించి, ఏటూరునాగారం మండలం రొయ్యూరులో ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను అటవీశాఖ అధికారులు కూల్చివేయడం, ప్రశ్నిస్తున్న సోషల్ మీడియాపై పోలీసులు కేసులు నమోదు చేయడం పలువిషయాలపై చర్చించుకున్నారు.

## జీటిఏ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



వరంగల్ జులై 11 మేజర్ న్యూస్ (సూర్య)ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జిటిఏ)ఆధ్వర్యంలో మెంబర్షిప్ క్యాంపెయిన్ గవర్నమెంట్ హై స్కూల్ శంభునిపేట,గవర్నమెంట్ హై స్కూల్ శివనగర్ లో నిర్వహించారు.ఈ మెంబర్షిప్ క్యాంపెయిన్ కార్యక్రమంలో వరంగల్ జిల్లా జిటిఏ అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్,జనరల్ సెక్రటరీ పి.వీరాచారి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు.కార్యక్రమంలో శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాబాయి, జిటిఏ కోశాధికారి రాములు,జిల్లా బాధ్యులు నరేంద్ర స్వామి,శ్రీకాంత్,గంగాధర్,ఖిలా వరంగల్ మండల బాధ్యులు కుర్చపల్లి బిక్షపతి,దొంతి రఘు,వరంగల్ మండల బాధ్యులు ఆకోజు కిరణ్,భారత అశోక్, మార్గం నవీన్,వివేక్, సిద్దేశ్వర్,వెంకటేష్, మమత,పవిత్ర,ఊహ తదితరులు పాల్గొన్నారు,



## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడకల ఇళ్లు, కాజీపేట ఆర్వోబీ, భద్రకాళి చెరువు పూడికతీత పనుల పై ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష**

హనుమకొండ సూర్య ప్రతినిధి, జులై 11, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్ పశ్చిమ నియోజక వర్గ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్లు, కాజీపేట ఆర్వోబీ నిర్మాణ పనుల పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత పనులపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి రెవెన్యూ, మున్సిపల్, గృహ నిర్మాణ, ఆర్ అండ్ బీ, సాగు నీటి పారుదల శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట ఆర్వోబీ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పనులు ఆలస్యం కాకుండా వేగంగా చేపట్టాలని పేర్కొన్నారు. అధికారులు, గుత్తేదారు సంస్థ సమన్వయంతో పనులు పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో రెండు పడక గదుల ఇళ్లు, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన వివరాలను, ఇప్పటి వరకు వాటి పురోగతిపై కలెక్టర్ అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనుల గురించి సాగు నీటిపారుదల శాఖ అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసు కున్నారు. సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హౌసింగ్ పిడి రవీందర్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్, హనుమకొండ,కాజీపేట తహసీల్దారులు రవీందర్ రెడ్డి, భావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో ఈసీఐఎల్ ఆఫీసర్ టెక్నికల్ శాలిని ప్రత్యేక పూజలు



గణపురం జులై 11 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈసీఐఎల్ హైదరాబాద్ ఆఫీసర్ టెక్నికల్ శాలిని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వినయ్ ఆమెను సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.



# ఉప్పొంగి ప్రవహిస్తున్న గోదావరి

**తెలంగాణ, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి 163 పై గల టేకులగూడెం వంతెన మూసివేత**

వాజేడు జూలై 11 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ములుగు జిల్లాలోని గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తుంది నది పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపీఎస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ములుగు జిల్లా ఎగువ భాగం నుండి గోదావరి నదికి






వరద ఉధృతి కి తెలంగాణ మరియు చత్తీస్ ఘడ్ రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి 163 పై టేకులగూడెం శివారులో గల రేగుమాగు వాగు పొంగి టేకులగూడెం వంతెన మీదుగా వరద నీరు ప్రవహిస్తున్నందున, వరద ఉధృతి తగ్గేవరకు వంతనపై ప్రయాణాలను నిషేధించారు బారికేడ్ లను ఏర్పాటు ఏర్పాటు చేశారు సరిహద్దు గ్రామాల ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే పోలీసు వారి సహాయం తీసుకోవాలని సూచించారు. ఇరు రాష్ట్రాల ప్రజలు ఒకవేళ ప్రయాణం చేయాల్సి వస్తే భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం మీదుగా ప్రయాణం చేయాలని సూచించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులని చెయ్యడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం




**మహిళాల అభ్యున్నతికి ప్రభుత్వం అందించే సహకారాలను అందరు సద్వినియోగం చేసుకోవాలి**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**

**మహిళా స్వయం ఉపాధి సంఘాలకు రెండు కోట్ల నలభై లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నాయిని**

కాజీపేట, జులై 11, మేజర్ న్యూస్ సూర్య: కాజీపేట్ ఫాతిమానగర్ లోని బాలవికాస భవనంలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు కోటి





మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ప్రభుత్వం మహిళా సాధికారాతకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రెండు కోట్ల నలభై లక్షల చెక్కును స్వయం ఉపాధిత సంఘాలకు అందజేయ్యడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. యూనియన్ బ్యాంకు వారు ముందుకొచ్చి ఇలాంటి మంచి కార్యక్రమాలకు సహకారాన్నందించినందుకు వారిని అభినదించారు. ప్రజా పాలనలో ప్రతి మహిళా ఒక ఇందిరా గాంధీ లాంటి శక్తివంతమైన మహిళగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పై , స్థానిక కార్పొరేటర్లు మానస రాంప్రసాద్, సర్తాజ్ బేగం ,విజయశ్రీ రజలి మరియు యూనియన్ బ్యాంకు అధికారులు, మెప్మా అధికారులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాం్రగెస్ లో ఆలీబాబా అరడజను దొంగలు

## నియోజకవర్గంలో ఎ్రరబెల్లి కక్షపూరిత రాజకీయాలు

## ఉంటే పాలకుర్తి లేకుంటే జనగామ ఇది ఎ్రరబెల్లి తీరు



తొ్రర్రూర్ జులై 11 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి నియోజకవర్గం లో కాం్రగెస్ పార్టీ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో మూడు పువ్వులు ఆరు కాయలు కొనసాగుతున్న తరుణంలో, ఎ్రరబెల్లి భజనపరులు ఝాన్సీ రెడ్డిని అడుగడుగునా అడ్డుకుంటూ కోవర్ట్ రాజకీయాలు చేసుకుంటూ 2023 సార్వత్రిక ఎన్నికల్లో ఝాన్సీ రెడ్డికి పౌరసత్వం లేదని అడ్డుకున్న ఎ్రరబెల్లికి సవాల్గా తన వారసత్వమైన యశస్విని రెడ్డి బరిలో దించి దయాకర్ రావు ను చిత్తుచిత్తుగా ఓడించింది. ఎ్రరబెల్లి ఝాన్సీ రెడ్డి పై ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన అదరకుండా బెదరకుండా మళ్లీ చూడకుండా మడిమ తిప్పకుండా ఝాన్సీ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించింది. కానీ ఎ్రరబెల్లి అంతటితో ఆగకుండా శిశి పాలుడు 101 తప్పు చేసినట్లుగా, చేసుకుంటూ పోయి వెనకటికి ఒక సామెత చెప్పినట్టు 'ఎవడు తీసుకున్న గోతిలో వాడే పడతాడు అన్న చందంగా' పాలకుర్తి ప్రజల ఇచ్చిన తీర్పు ఎ్రరబెల్లికి చెంపపెట్టయింది. ఎవరైనా ఓడిపోతే దాని నుండి గుణపాఠం నేర్చుకొని, ప్రజల యొక్క తీర్పును గౌరవించి పని చేస్తా రు కానీ ఎ్రరబెల్లి మాత్రం రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ పదవి పోయిన పదవుందనే భ్రమలోనే పాలకుర్తి నియోజకవర్గం లో కాం్రగెస్ పార్టీ నాయకత్వాన్ని చిన్నాభిన్నం చేయాలని ఉద్దేశంతో తన మోచేయినీరు తాగిన భజనపరులని కాం్రగెస్ కండువాలు కప్పుకోమని చెప్పి అడుగడుగునా ఝాన్సీ రెడ్డి కార్యక్రమాల్ని కోవర్ట్ లా ద్వారా సమాచారాన్ని తెలుసుకుంటూ ఝాన్సీ రెడ్డి పై ఆమె కుటుంబీకులపై మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ కాం్రగెస్ పార్టీ గెలుపుకు అడ్డుపడిన ఎ్రరబెల్లి తన అనుచర వర్గాన్ని కాం్రగెస్ పార్టీలో చేరమని సలహాలిచ్చి, మేక వన్నె పులుల్లాగా ఝాన్సీ రెడ్డి వెనుక తిప్పుతూ పాలకుర్తిలో కాం్రగెస్ పార్టీ విచ్ఛిన్నం మవుతుందని తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నాడు. అసెంబ్లీ ఎన్నికల్లో కాం్రగెస్ పార్టీ గెలుపు అనం తరం ఝాన్సీ రెడ్డిని రాజకీయంగా డ్యామేజ్ చేయాలని ఎ్రరబెల్లి కోవర్టులు భూదందాలకు గ్రామాల లో తగాదాలకు సెటిల్మెంట్లకు పూనుకొని వసూలురాజాలుగా నాలుగు నెలలు గడవక ముందే శిఖండి అవతారం ఎత్తారు. వీరి యొక్క కదలికలను గుర్తించిన ఝాన్సీ రెడ్డి వారి యొక్క ఆగడాలకు అడ్డుకట్ట వేయడంతో 'శివుడి వరం పొందిన బస్మాసురుడు శివుడు నెత్తిన్నే చేయి పెట్టబోయిన చందంగా ఝాన్సీ రెడ్డి రాజకీయాలపై తప్పుడు ఆరోపణలు చేయడం, ఆనవాయితీగా మార్చుకోవడం చర్చనీయాంశంగా మారింది. కష్టపడ్డా కాం్రగెస్ కార్యకర్తలు పార్టీకి ఉన్నప్పటికీ కండువాళ్ళు మార్చిన కోవార్డులే పార్టీ మనగడకు ప్రమాదం చేకూర్చాలని పనిచేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. గత ఎన్నికల్లో ఝాన్సీ రెడ్డికి పౌరసత్వం లేదని తన కోడల్ని బరిలో దించబోతుందని ఆమె ఎ్రరబెల్లి చేతిలో ఓడిపోతుందని ప్రగల్భా పలికి, వ్యక్తి ఎ్రరబె ఎ్రరబెల్లి గెలుపు తలకిందులు కాగానే గతంలో తాను చేసిన కాం్రటాక్టు పనుల పెండింగ్ బిల్లులు వసూలు చేసుకోవాలని ఉద్దేశంతో ఎ్రరబెల్లి దయాకర్ రావు ఆదేశాలనుసారం కాం్రగెస్ కండువా కప్పుకుని, పొద్దంతా ఝాన్సీ రెడ్డితో పొద్దుగూకగానే దయాకర్ రావు ఏజెంట్లతో సంప్రదింపులు జరుపుతున్నాడని వదంతులు వినిపిస్తున్నాయి. ఆనాడు అలీబాబా అరడజను దొంగల్లో ఇతను కూడా ఒకడు ఇలాంటి వాడు అటువైపు మాట్లాడుకుంటూనే ఇటువైపు ఝాన్సీ రెడ్డి పక్కనే సుద్ద పూసలాగా విన్యాసాలు చేస్తున్నాడని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఝాన్సీ రెడ్డి వీరిపై సీత కన్ను వేయాల్సిందే అని స్థానికులు అంటున్నారు. ఏ రోటి కాడ ఆ పాట పాడే , ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ కండువాళ్ళు కప్పుకునే రాజకీయ బిక్షాటకుల పట్ల కోర్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఈ అర డజన్ దొంగలు పాలకుర్తి నియోజకవర్గం అంతా పర్యటిస్తూ 'అవ్వకు బువ్వ పెట్టలేనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేపిస్తానన్న చందంగా' పాలకుర్తి ప్రజల్ని కన్ఫ్యూజ్ చేయడం కొరకు, ఝాన్సీ రెడ్డి పై ఎమ్మెల్యే అసోసియేషన్ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు మీడియాలో తప్పుడు కథనాలు, ప్రచురింప చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు పొద్దంతా వార్ సాయంత్రం బార్ కార్యక్రమాలు నిర్వహిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎ్రరబెల్లి ఏరా రాజకీయాలకు కాం్రగెస్ పార్టీ గెలుపుకు అడ్డంకిగా మారి దయాకర్ రావుతో ప్యాకేజీల పర్వం కొనసాగించాలని చూస్తున్నట్టు సమాచారం.



## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏసీ ప్రెస్ మీట్ హాల్ ను ప్రారంభించిన వేముల



హనుమకొండ, జూలై 11, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ మొదటి అంతస్తులో ఆధునీకరించిన ప్రెస్ మీట్ హాల్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు శుక్రవారం ప్రారంభించారు. ప్రెస్ మీట్ కోసం వచ్చే వారికి, మీడియాకు ప్రత్యేకంగా కుర్చీలు, హాల్ లో ఆధునిక లైటింగ్ సౌకర్యంతో పాటు ఏసీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్లబ్ అభివృద్ధిలో భాగంగా అవసరమైన శాశ్వత పనులను చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయకార్యదర్శులు సంపెట్ సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మాటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ఎండీ నయీంపాషా,గుండెబోయిన దిలీప్ కుమార్, కందుకూరి సంజీవ్, మంచాల రాజు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ

## ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లావైద్యాధికారి



ములుగు రూరల్, జూలై 11 ( మేజర్ న్యూస్ సూర్య) : ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహణ ర్యాలీని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా ప్రధానాసుపత్రి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం డీఎంఅండ్ హెచ్ఓ గోపాల్ రావు మాట్లాడుతూ జనాభా పెరుగుదలవల్ల నిరుద్యోగం, పోషకాహార లోపం, జీవన ప్రమాణాలు క్షీణించి ఆర్థిక, సామాజిక సమస్యలు తలెత్తుతాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల్లో జనాభా నియంత్రణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా యువతకు తగిన కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించడం ద్వారా లైంగిక, ప్రసవ హక్కులపై స్వయం నిర్ణయం తీసుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. మాత - శిశు ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా తీసుకుని ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని, ప్రతి జిల్లాలో మాత శిశు సంక్షేమ కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో 102 అంబులెన్స్ సేవలు, స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక శాశ్వత కుటుంబ నియంత్రణ విధానాలను పాటించేవారి జాబితాను పీహెచ్సీల ద్వారా సిద్ధం చేసి జిల్లా కార్యాలయానికి పంపితే, అవసరమైన శస్త్ర చికిత్సలను నిర్వహిస్తామని తెలిపారు. అంతర ఇంజెక్షన్ వంటి తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు ప్రతి శనివారం పీహెచ్సీ కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మాత-శిశు పోషకాహార ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. గ్రామీణ ఉపకేంద్రాలలో నిర్వహించే ఏఎంసీ క్లినిక్లు, వీహెచ్ఎన్డీ లలో మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, తాత్కాలిక నియంత్రణ పద్ధతులపై మహిళలకు అవగాహన పెంచాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ పవన్ కుమార్, రాయినిగూడెం పీహెచ్ సీ డాక్టర్ నాగ ఆణేష్ , సహాయక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్, డిపిఎంహెచ్వో సాంబయ్య, ఎస్ఓ స్వరూపరాణి, సురేష్ బాబు, దేవేందర్, నిర్మల మేరీ, దేవమ్మ, ఫార్మసీ ఆఫీసర్ వినోద్, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




### - హెచ్ఐవి స్క్రీనింగ్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా వైద్యాధికారి

గ్రామాలలో హెచ్ఐవి పరీక్షల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ వాహనాన్ని జిల్లా వైద్యాధికారి గోపాలరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, హెచ్ఐవి ప్రోగ్రాం కోఆర్డినేటర్ జ్యోతి, ఫార్మసీ ఆఫీసర్ వినోద్, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు దుర్గ తండావాసులు



జఫర్ గడ్, జూలై 11 మేజర్ న్యూస్ సూర్య: సిత్ల పండుగ పండుగ సందర్భంగా తమను వెలివేశారని తప్పుడు ప్రచారం చేసి తమపై అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని దుర్గా తండావాసులు శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సిత్ల పండుగ జరుపుకునే భూమిని అక్రమంగా పట్టా చేయించుకోవడానికి గ్రామస్తులు సహకరించలేదని నేపంతో మాజీ సర్పంచ్ భర్త తమపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు.గ్రామంలో పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎవరికి వారే సాంప్రదాయ బద్ధంగా జంతుబలులు చేస్తారని తాము ఎవరిని పండుగ జరుపుకోవడానికి ఇబ్బంది పెట్టలేదని అక్రమంగా భూమి పట్టా చేయించుకోవడానికి సహకరించలేదని నెపంతోనే తమపై కేసులు పెట్టారని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఇట్టి భూమిపై అనేక దశలుగా పంచాయతీలు నిర్వహించారని తెలిపారు. భూ యజమానులు తండావాసులకు భూమిని అమ్ముతున్నారని కోపంతోనే తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.



## సీఎంఆర్ ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 11, మేజర్ న్యూస్ సూర్య: లక్ష్యాలను అనుగుణంగా రైస్ మిల్లర్లు సిఎంఆర్ ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలని లేనియెడల చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారంరబీ, ఖరీఫ్ 2024.25 సీఎంఆర్ డెలివరీ, రేషన్ కార్డులు, రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తులు తదితర అంశాల పైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తహసీల్దార్ లతో, రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యాలను అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలని లేనిచో చర్యలు తప్పవన్నారు. ఖరీఫ్ (వానాకాలం) 2024-25 సీజన్ కు సంబంధించి 91827.554 మెట్రిక్ టన్నుల బియ్యానికి గాను 73664.210 మెట్రిక్ టన్నుల బియ్యం, 80.22 శాతం ఇప్పటికే మిల్లింగ్ చేసి డెలివరీ చేయగా ఇంకా 18163.344 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే రబీ (యాసంగి) 2024-25 సీజన్ కు సంబంధించి 144834.216 మెట్రిక్ టన్నుల బియ్యానికి గాను 38135.916 మెట్రిక్ టన్నుల బియ్యం, 26.33 శాతం ఇప్పటికే మిల్లింగ్ చేసి డెలివరీ చేయగా ఇంకా 106698.300 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందని పేర్కొన్నారు.దేవరుప్పల మండలం మన్పహాడ్ గ్రామానికి చెందిన శ్రీ సాయి రామ్ మోడ్రన్ బిన్నీ రైస్ మిల్ రబీ 2022 -23 అలాగే 2023 -24 పంటకు సంబంధించిన 5.67 కోట్ల విలువగల సిఎంఆర్ ను క్లియర్ చేయనందున యజమాని పి చంద్రశేఖర్ రెడ్డి పైన క్రిమినల్ కేసు వేయడం జరిగిందని అలాగే రెవెన్యూ రికవరీ ఆక్ట్ ప్రకారం ఆస్తుల జప్తుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎన్ఎఫ్బిఎస్ దరఖాస్తు లకు సంబందించి అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలనను వేగవంతం చేయడం వలన ఎన్ఎఫ్బిఎస్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకంకింద 769 మంది అర్హులైన లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వానికి పంపగా అందులో 576 మందికి 20,000 చొప్పున 1,15,20,000 రూపాయలు మంజూరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశం లో ఆర్డీవో లు, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పేదవారి కళను నెరవేర్చడమే

# ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం



### రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి జిల్లా 11 (మేజర్ న్యూస్): పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణం పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎంపిడిఓ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# దామరకుంట సాంఘిక సంక్షేమ పాఠశాలలో అపరిశుభ్రత

### అధ్వానంగా పారిశుధ్యం

### పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### సిబ్బందిపై ఆగ్రహం

కాటారం, జూలై 11, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం లో దామరకుంట సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల , గంగారం మోడల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. దామరకుంట సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల అపరిశుభ్రంగా ఉండడంపై సిబ్బందిపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్





పరిశీలించి వంట కోసం తెచ్చిన కూరగాయలు పరిశుభ్రంగా లేకపోవడం, వంటగదిలో ఈగలు ఉండడం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని , ఆహార తయారీ ప్రదేశాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలగకూడదని, పాఠశాల లో పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పాఠశాలలో మార్పు రాకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వానకాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, స్టోర్ రూమ్, పరిశీలించి విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలపై నివేదిక



ఇవ్వాలని స్పష్టం చేశారు. కొన్నిచోట్ల భవనం పెచ్చులు ఊడుతున్నాయని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలు ఉండటంతో తరగతి గదులు సరిపోవడం లేదని ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పాఠశాల వెనకాల నిరుపయోగంగా ఉన్న జూనియర్ కళాశాల భవనాన్ని పరిశీలించి మరమత్తులు చేసి అందుబాటులోకి తేవాలని టిఎస్పి డబ్ల్యూఐడిసి ఈ ఈ కి ఆదేశించారు. గంగారం గ్రామంలో మోడల్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో జరుగుతున్న మరమత్తు పనులను పరిశీలించారు. పాఠశాల వెనుకాల గల హాస్టల్ భవనాన్ని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు, పాఠశాల భవనం ముందు కొంత మేర మిగిలా సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలని, పాఠశాల విద్యార్థుల కోసం వంటగది నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ప్రథమ పద్యాలు కోరగా నిధులు మంజూరు చేస్తామని, హాస్టల్ భవనంలో గ్లిజర్ తో పాటు కావాల్సిన మౌలిక వసతులు కల్పన నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాజేందర్, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అడ్డూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టెస్కాబ్ చైర్మన్ కొండూరి జన్మదిన వేడుకలు

## కొండూరి తోనే సహకార బ్యాంకుల బలోపేతం

## పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

## విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ



మల్హార్, జూలై 11 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ (టెస్కాబ్) చైర్మన్ కొండూరి రవిందర్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లో ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కొండూరి రవిందర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని తాడిచర్ల జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాడిచర్ల ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ టెస్కాబ్ చైర్మన్ గా కొండూరి రవిందర్ రావు తెలంగాణ సహకార బ్యాంకులను దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దారని తెలిపారు. అనేక సంస్కరణలు తీసుకొచ్చి బ్యాంకులను బలోపేతం చేయడంతోపాటు రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకు అందించే రుణాలు, ఉత్తమ సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల కె.డి.సి.సి బ్యాంకు మేనేజర్ డి. వెంకట్రాజం, సిఈఓ సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సహకార బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.








# డెంగ్యూ, మలేరియా నివారణకు ప్రజలు భాగస్వామ్యం కావాలి

## మున్సిపల్ కమిషనర్ సంపత్



ములుగురూరల్, జూలై 11 ( మేజర్ న్యూస్ సూర్య) : వర్షాకాలంలో దోమలద్వారా సంక్రమించి వ్యాధుల నివారణకు మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటోందని, దీనికి ప్రజలు సైతం భాస్వాములు మున్సిపల్ కమిషనర్ సంపత్ సూచించారు. శుక్రవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని గడిగడ్డలో మున్సిపాలిటీ అధికారులతో పాటు హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్య కర్తల బృందం ఇంటింటా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సంపత్ మాట్లాడుతూ వర్షాకాలం దోమలకు అనుకూలమైన కాలమని వాటిని నిర్మూలనకోసం ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రత పాటించా లని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమల నివారణకు మున్సిపాలిటీ తరుపున ప్రత్యేక శుభ్రతా కార్యక్రమాలు కొనసాగుతాయని, దీనికి ప్రజలుకూడా భాగస్వాములై డెంగ్యూ, మలేరియా వ్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ ప్రజలకు అవగాహణ కల్పించారు.

# పాండవుల గుట్టలో దారుణ హత్య



రేగొండ, జూలై 11, మేజర్ న్యూస్ (సూర్య) : రేగొండ మం డలంలోని పాండవుల గుట్టలో శుక్రవారం అనుమానస్పద స్థితిలో దారుణ హత్య జరిగింది. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు... భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామానికి చెందిన పర్శ రవి (55) మొదటి భార్య లక్ష్మి వదిలి ఉంటున్నాడు. ప్రస్తుతం అదే మండలం గుడాడుపల్లి గ్రా మానికి చెందిన భర్త చనిపోయిన రేణుకతో ఉంటున్నాడు. రేణుక మొదటి భర్త కుమారుడు శ్రీకర్ హైదరాబాద్ లో లిఫ్ట్ టెక్నీషియన్ గా పని చేస్తున్నాడు. తన తల్లిని లోబరుచుకున్నాడని కోపంతో శ్రీకర్ రవిని పాండలగుట్ట సమీపంలో తాడుతో ఊరేసి చంపినట్లు చెప్తున్నారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా.. పూర్తి వివరాలు తెలియలేదని, విచారణ చేస్తున్నామన్నారు. మృతుని వివరాలు మాత్రం వెల్లడించారు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు తరుణ్, విష్ణు ఉన్నారు. సంఘటన స్థలానికి సీఐ మలేష్ యాదవ్, ఎస్సై సందీప్ కుమార్ చేరుకొని దర్యాప్తు చేపట్టారు. రవి మృతికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.





# కామ్రేడ్ జక్కుల చేరాలుకు నివాళులు

గీసుగొండ జులై 11 మేజర్ న్యూస్ (సూర్య): కామ్రేడ్ ఓంకార్ అడుగుజాడలో నడిచి,ఆయన నాయకత్వంలో పనిచేసిన కామ్రేడ్ జక్కుల చేరాలు అకాలమరణం పొందడం బాధాకరమని ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న అన్నారు.కొమ్మాల గ్రామానికి చెందిన కామ్రేడ్ జక్కుల చేరాలు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఎంసీపీఐ(యు) పార్టీకి తన పెద్ద కొడుకు జక్కుల రాజును పార్టీ కార్యక్రమంలో తీసుకొని ఎంతో ప్రోత్సాహాన్ని అందించి మండల డివిజన్ నాయకుడిగా ఎదుగుటకు ఎంతో తోడ్పాటునందించాడని గుర్తు చేశారు.కామ్రేడ్ చేరాలు అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించటం పార్టీకి ప్రజా సంఘాలకు ఎనలేని లోటు అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి కనకం సంధ్య,మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్,డివిజన్ కమిటీ సభ్యులు బండి బుచ్చయ్య, సోమిడి రవి,మహిళా సంఘం నాయకురాలు ఈక యమున,గ్రామ పార్టీ సభ్యులు పులిచేరి సుధాకర్,రాజమౌళి మల్లేష్,పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలిపాక గ్రామ కల్వర్టు,రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

## ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



ములుగు జూలై 11 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో తిప్పాపురం గ్రామపంచాయతీ కలిపాక గ్రామంలో శుక్రవారంఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ 5వ ఏజెన్సీ ప్రాంత పరిధిలోని ఆదివాసులు నివసిస్తున్న కలిపాక గ్రామం నుండి పెంకవాగు వరకు కల్వర్టు,రోడ్డు లేక స్కూలు ఉండి ఉపాధ్యాయులు రాక అక్కడ పిల్లలకు చదువు చెప్పేవారు లేక పుట్టఒకరు చెట్టుకు ఒకరు వాగులు, వంకలు,అడవుల వెంట తిరుగుతూ వాళ్ల భవిష్యత్తు ఆగోమ్య గోచరంగా ఉందని వాపోయారు.కలిపాక గ్రామ ఆదివాసులు గత 50 సం,ల నుండి నివసిస్తూ ఉన్న రోడ్డు నిర్మాణ పనులు లేక రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి అని మండిపడ్డారు. కలిపాక ఆదివాసీల ప్రజల వైద్య నిమిత్తంలో అత్యవసర పరిస్థితుల్లో కలిపాక గ్రామం చుట్టూ వాగు ఉండటంతో వాగు దాటే సమయంలో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు.కలిపాక ఆదివాసుల ప్రాణంపై గ్యారెంటీ లేని బ్రతుకులు పాలక ప్రభుత్వాలు కల్పించాయని దుయ్యబట్టారు.తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కలిపాక గ్రామ ఆదివాసుల సమస్యలను గాలికి వదిలేసి విధులకు సక్రమంగా హాజరు కాని తిప్పాపురం గ్రామపంచాయతీ సెక్రటరీ ని సస్పెండ్ చేయాలని కోరారు.ఆదివాసి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులకు ఎన్ని సార్లు దరఖాస్తులు పెట్టిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.కలిపాక గ్రామ ఆదివాసులకు కల్వర్టు,రోడ్డు నిర్మాణ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నాలు,రాస్తారోకోలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,మీడియం రమేష్, బాడిశ రామక్క,కుంజ బాలమ్మ , మీడియంసంగీత, మీడియం సత్యవతి, కుంజ మల్లేష్ , మీడియం ప్రియాంక, మీడియం పూర్ణ, మీడియం ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్



**- రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి**

**- స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ జండా ఎగరవేస్తాం**

**- రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

వర్ధన్నపేట జూలై 11 మేజర్ న్యూస్ సూర్య: అమలుకు సాధ్యం కానీ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలనలో అధోగతి పాలవుతుందని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో నూతన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం దయాకర్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల.కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోదుమల.మధు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధన్నపేట మండల విస్తృత స్థాయి సమావేశం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు దయాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బూటకపు, అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన చరిత్ర రేవంత్ రెడ్డిదని నోరు తెరిస్తే అన్ని అబద్ధాల హామీలని చెప్పడం అలవాటుగా మారిపోయింది విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలలో రోజురోజుకు విశ్వాసనీయత కోల్పోతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కుంటి సాకులు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి తప్పించుకోవాలని చూస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మహాలక్ష్మి లు హామీల అమలు కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రైతులు సాగునీరు లేక గోష పడుతున్న సాగునీరు అందించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ జెండా ఎగరవేస్తామని



అన్నారు. కార్యకర్తలు మొక్కవోని ధైర్యంతో పని చేసి విజయం సాధించాలన్నారు. ఊరూరా గులాబీ జెండా ఎగురవేసి కేసిఆర్ కు కానుకగా అందించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కు ఎవరు ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జి చింతల.యాదగిరి, మాజీ ఎంపీపీ అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం భిక్షపతి, ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు, మాజీ వైస్ ఎంపీపీ చొప్పరి సోమయ్య, ఇన్చార్జిలు గుజ్జ.సంపత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల.యెలెందర్ రెడ్డి, సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య, దుగ్యాల.మాధవ రావు, ఏరుగొండ వేణుగోపాలరావు, సుంకరి.సాంబయ్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, అన్ని గ్రామ పార్టీల అధ్యక్షులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో పంట విక్రయించే రైతులపై భారం మోపద్దు

**పలురకాల పేరుతో రైతులపై వేస్తున్న ఖర్చులు తగ్గించాలి**

**ఈనామ్ రద్దు చేయాలి**

**మార్కెట్ ఆవరణలో రైతులకు విశ్రాంతి భవనం నిర్మించాలి**

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్- సోమిడి శ్రీనివాస్**

**రైతు సమస్యలపై మంత్రి తుమ్మలకు**

**వినతిపత్రం అందచేసిన రైతు సంఘం నాయకులు**



గీసుగొండ జూలై 11 మేజర్ న్యూస్ (సూర్య): వ్యవసాయ మార్కెట్లో పంట విక్రయిస్తున్న రైతులపై ఎలాంటి ఖర్చులను వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం హైదరాబాద్ లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతులు ఎదుర్కుంటున్న సమస్యలపై రైతు సంఘం నాయకులు సోమిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్ కు తీసుకొస్తే రకరకాల పేర్లతో ఖర్చులు తీస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,మార్కెట్ కు తీసుకొచ్చిన పంటలు ఈనామ్ తో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ నామ్ వెంటనే రద్దు చేసి, పాత పద్ధతినే కొనసాగించాలన్నారు. పంటలు బస్తాలు మార్కెట్ కు రైతులు తీసుకువచ్చిన తర్వాత అనేక రకాలుగా దాడువాయి,అమాలి,దిగుమతి,చాట అనే విధంగా అనేక రకాలుగా రైతుల నుండి ఖర్చులు వేస్తున్నారని తెలిపారు.తాడువాయిలకు రైతులు చెల్లిస్తున్న రూపాయలు మార్కెట్ కమిటీలు చెల్లించే విధంగా ఉండాలన్నారు.కాశిబుగ్గ నుండి మొగిలిచర్ల కు పోయే ప్రధాన రహదారి పక్కన ఉన్న ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో కు సంబంధించిన 37 గుంటల ఖాళీ స్థలంలో రైతులకు ఉపయోగపడే విధంగా విశ్రాంతి భవనం,శిక్షణ కేంద్రాలను నిర్మించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శి మల్లేశం,తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కోశాధికారి నిరుల రవీందర్,రాష్ట్ర కమిటీ సభ్యులు వరికల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతానికిపెంచడం హర్షనీయం

**కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్**



ములుగు రూరల్, జూలై 11 ( మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచడం హర్షనీయమని కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. రిజర్వేషన్ పెంచడానికి మంత్రి వర్గ సమావేశంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీసీ రిజర్వేషన్ పెంపు చారిత్రాత్మక నిర్ణయంమని, బీసీల రాజకీయ ఎదుగుదలకు ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కొనియాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను హర్షిస్తూ ప్రతి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి, మంత్రి సీతక్క, పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు.

# ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ



ములుగు రూరల్, జూలై 11 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ రేవూరి రమణారెడ్డి సహకారంతో ములుగు బాయ్స్ హై స్కూల్, గరల్స్ హై స్కూల్ లో విద్యార్థులకు స్పోర్ట్స్, స్టడీ మెటీరియల్ ను అందజేశారు. బాయ్స్ హైస్కూల్ లో క్రికెట్, వాలీబాల్, షటిల్స్, ఇంగ్లీష్ గ్రామర్ బుక్, డిక్షనరీస్, గరల్స్ హైస్కూల్ లో రింగ్స్, స్కిప్పింగ్, చెస్ బోర్డ్, డిక్షనరీలను ప్రధాన ఉపాధ్యాయులచేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు క్యాతం రాజేందర్, ఝాన్సీ మాట్లాడుతూ విద్యార్థులకు స్పోర్ట్స్, స్టడీ మెటీరియల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్, కార్యదర్శి లయన్ చుంచు రమేష్, లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి, బాయ్స్ హై స్కూల్, గరల్స్ హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాల అందజేత



గీసుగొండ జూలై 11 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పై లబ్దిదారులకు,గ్రామ స్థాయి ఉద్యోగులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు అవగాహన కల్పించాలని ఇంచార్జి ఎంపిడిఓ పాక శ్రీనివాస్ అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం లబ్దిదారులకు ఆయన మంజూరు పత్రాలను అందచేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పంచాయితి కార్యదర్శులు సమన్వయం చేసుకుంటూ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమములో సూపర్ డెంట్ కమలాకర్,ఏఈ వినోద్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం




**42 శాతం రిజర్వేషన్ అమలుకు తీర్మానంతో కాటారంలో సంబరాలు**

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం**

కాటారం, జులై 11, మేజర్ సూర్య న్యూస్: సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల సాధన కోసం బీసీలకు 42 శాతం కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ అమలు చేస్తుందని కాటారం కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీర్మానంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాకాయలు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళికలో కామారెడ్డి డిక్లరేషన్ లో బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెరపైకి తీసుకొచ్చామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కులగనన చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని చేసేందుకు రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి ఆమోదించడంతోపాటు శాసనమండలి లో ఆమోదం చేసి కేంద్రానికి పంపారని తెలిపారు. చట్టపరంగా బలహీన వర్గాల జనాభాపరంగా హక్కులు కల్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు, బీసీ రిజర్వేషన్ పెంపు పై భారత సమాజం హర్షం వ్యక్తం చేస్తుందని, ఎన్ని కుట్రలు చేసినా రిజర్వేషన్ అమలు ఆగేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు తెప్పల దేవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మంత్రి నియోజక వర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టూరి మహేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి



**జిల్లా విద్యాశాఖాధికారి డి.భోజన్న**

స్టేషన్ ఘనపూర్, జులై 11,మేజర్ న్యూస్ (సూర్య):విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జనగామ జిల్లా విద్యాశాఖాధికారి డి.భోజన్న అన్నారు.శుక్రవారం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ తరగతులను సందర్శించి 10వ తరగతిలో గణితం బోధిస్తున్న ఉపాధ్యాయుని బోధనను పరిశీలించారు. తదనంతరం పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ వినయం, విధేయత, క్రమశిక్షణను మార్గాలుగా ఎంచుకొని విద్యార్థులు చదువును కొనసాగిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. ఉన్నత చదువు ద్వారా మాత్రమే సమాజంలో గుర్తింపుతో పాటు మంచి హోదా వస్తుందన్నారు. కాబట్టి విద్యార్థులు ఇతరత్రా దురలవాట్లకు లోనుకాకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు తరగతి గదిలో చురుకుగా ఉంటే ఉపాధ్యాయులలో పాజిటివ్ ఎనర్జీ డెవలప్ అయి ఉత్తమ బోధన కొనసాగుతుందని, కాబట్టి విద్యార్థులు తరగతి గదిలో చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఉచితంగా లభిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. పాఠశాలలోని పలు రికార్డులను టీచర్ల డైరీలను, బేస్ లైన్ పరీక్ష వివరాలు, పాఠ్య ప్రణాళికలు తదితరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన తయారీ కేంద్రం పరిశీలించి తయారీ విధానంలో జాగ్రత్త వహించాలన్నారు. వంట చేయు పరిసరాలు శుభ్రంగా ఉండడంతో పాటు వంట మనుషులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జి. కొమురయ్య, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## పిఆర్ టియు సభ్యత్వ నమోదు




చిట్యాల, జూలై 11 మేజర్ న్యూస్: మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలో పిఆర్టీయు సభ్యత్వ నమోదు ప్రారంభమైందని పి ఆర్ టి యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాస్ సూదం సాంబమూర్తి తెలిపారు. శుక్రవారం మండలంలో జూకల్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, నైన్ పాక ఉన్నత పాఠశాల గోపాల్ పూర్ ఉన్నత పాఠశాలలలో సభ్యత్వ నమోదు పూర్తి చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బండి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలను తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద సత్యనారాయణ, కూచనపల్లి శ్రీనివాస్ గిరగాని కృష్ణరావుల ఉర్మిలారెడ్డి నూకల లింగయ్య, చిలకమారి సదానందం, పల్లవి, డాక్టర్ రఫీ, రంజిత్, స్వరూప రాణి, రవీందర్, ఉమాదేవి, బండి ప్రసాద్, గాజర్ల శ్రీనివాస్, పల్లవి, ప్రణిత తదితరులు పాల్గొన్నారు.

**రిజర్వాయర్లను నింపి కాల్వల ద్వారా**

## ప్రతి పంటకు నీరందిస్తాం

**గ్రంథాలయ చైర్మన్ మారుజోడు**



రఘునాథపల్లి జూలై 11 మేజర్ న్యూస్ సూర్య:-దేవాదుల నీటి ద్వారా నియోజకవర్గంలోని ప్రతి రిజర్వాయర్ను నింపి కాలువల ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి పంటకు సాగునీరు అందించటమే దేవాదుల సృష్టికర్త కడియం శ్రీహరి లక్ష్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు శుక్రవారం శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు లింగాల జగదీచందర్ రెడ్డి తో కలిసి అశ్వరావుపల్లి రిజర్వాయర్ ను సందర్శించి దేవాదాల నుండి వచ్చేనీటి ద్వారా రిజర్వాయర్ నిండుటకు వచ్చిందని ఇట్టి విషయాన్ని ఒకటి రెండు రోజుల్లో శాసనసభ్యులు కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి మండలంలోని ప్రతి పంట కాలువకు నీరు అందే విధంగా కృషి చేస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, తోటకూర రమేష్, గౌరిగి రవి, సురేందర్ రెడ్డి, మల్లారెడ్డి,తురుగొండ స్వామి, కుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు

# గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**కిలో ఎండు గంజాయి స్వాధీనం**

**పరారీలో మరో ఇద్దరు నిందితులు**

**గంజాయి విక్రయించినా సేవించినా కఠిన చర్యలు తప్పవు**

**విలేకరుల సమావేశంలో**

**చిట్యాల సిఐ డి మల్లేష్**



భూపాలపల్లి రూరల్ జూలై 11 మేజర్ న్యూస్ సూర్య:అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు చిట్యాల సిఐ డి మల్లేష్ తెలిపారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై రేఖ అశోక్, రెండవ ఎస్ ఐ జి అమూల్య ల తో కలిసి ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలను వెల్లడించారు. శుక్రవారం ఉదయం మండలంలోని గాంధీనగర్ గ్రామ శివారులో ఎస్సై అశోక్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేపట్టారనీ, అదే సమయంలో ఓవ్యక్తి పోలీసులను చూసి తప్పించుకొవడానికి ప్రయత్నించగా నిందితుడిని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద కిలో ఎండు గంజాయి లభించినట్లు తెలిపారు. ఇరువురు సాక్షుల సమక్షంలో నిందితుడి వాంగ్మూలం సేకరించినట్లు తెలిపారు. పట్టుబడిన నిందితుడు గణపురం మండల పరిధిలోని వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన బెడ్డల శ్రీనివాస్ గా గుర్తించామన్నారు. నిందితుడు హైదరాబాద్ లోని ఒక పబ్ లో పని చేస్తున్న క్రమంలో మహారాష్ట్ర రాష్ట్రంలోని బల్లార్షకు చెందిన సల్మాన్ మాజీత్ ఖాన్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడిందని. ఈ క్రమంలో మహారాష్ట్రలో గంజాయి తక్కువ ధరకు లభిస్తుందని, పబ్ లో పని చేయడం కంటే మా ప్రాంతంలో తక్కువ ధరకు కొనుగోలు చేసి మీ ప్రాంతంలో ఎక్కువ ధరకు విక్రయిస్తే అధిక లాభాలు అర్జించవచ్చని చెప్పడంతో డబ్బు ఆశతో బెడ్డల శ్రీనివాస్ తన గ్రామంలోని బాల్య మిత్రుడైన జనగాం ప్రేమ్ తేజ్ కు విషయాన్ని చెప్పాడు. గంజాయిని కొనుగోలు చేసి తెస్తే భూపాలపల్లి, రామప్ప కాలనీ, గణపురం ప్రాంతాల్లో విక్రయించి లాభాలు పంచుకుందాని ప్రేమ్ తేజ్ చెప్పడంతో గత కొంతకాలంగా సల్మాన్ మాజీత్ ద్వారా గంజాయిని తెచ్చి భూపాలపల్లి, గణపురం ప్రాంతాల్లో విక్రయిస్తున్నారని సీఐ వివరించారు ఈ క్రమంలో ఈ నెల 9న సల్మాన్ మాజీత్ ఖాన్ నుంచి కిలో గంజాయి కొనుగోలు చేసి తిరిగి వస్తూ గాంధీనగర్ వద్ద ప్రేమ్ తేజ్ కోసం ఎదురుచూస్తున్న క్రమంలో నిందితుడిని పట్టుకొని కిలో గంజాయి స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించామని, ప్రేమ్ తేజ్, సల్మాన్ మాజీత్ ఖాన్ పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

గంజాయి విక్రయించినా సేవించినా కఠిన చర్యలు తప్పవు

గంజాయి విక్రయించినా సేవించినా కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మత్తు పదార్థాల నియంత్రణ కోసం కృషి చేస్తుందని అందరి భాగస్వామ్యంతో గంజాయి తదితర మత్తు పదార్థాలను నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చిట్యాల సిఐ డి మల్లేష్ అన్నారు. ముఖ్యంగా యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు ప్రత్యేకంగా బాధ్యత తీసుకోవాలని వారి ప్రవర్తనలో ఇలాంటి మార్పు వచ్చిన గమనించాలని సిఐ సూచించారు. గంజాయి నియంత్రణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రజలు బాధ్యతతో గంజాయి కి సంబంధించిన సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐ తెలిపారు.

# సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు



రఘునాథపల్లి జులై 11 మేజర్ న్యూస్ సూర్య: కుర్చపల్లి గ్రామంలో జరుగుతున్న మండల స్థాయి శిక్షణ తరగతులను జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు పాల్గొని ప్రారంభించారు. కులం మతం మతోన్మాద ప్రమాదం -ప్రతిఘటన అంశంపై పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి క్లాస్ బోధించారు.సెకండ్ క్లాస్ జాతీయ,అంతర్జాతీయ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై సీపీయం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రసంగించారు.ఈ క్లాసులకు పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.కాసుల ప్రారంభ సూచిక గా సిపిఎం జండా ఆవిష్కరణ సీనియర్ నాయకులు కాసాని వెంకన్న చేశారు.ఈ క్లాసులలో పార్టీ మండల కమిటీ సభ్యులు కాసాని పుల్లయ్య మంచాల మల్లేష్ మైలారపు వెంకటేశ్వర్లు సాగ యాదగిరి ఇంజా వెంకటస్వామి పొదల లవ కుమార్ సీనియర్ నాయకులు భీమగొని చంద్రయ్య శాగ యాదగిరి పార్టీ గ్రామ శాఖ కార్యద ర్శులు వారాల రాజు పులిగిల్ల రాజు తోటకూరి నరేష్ పులిగిల్ల నరేష్ గ్రామ సీనియర్ నాయకులు తోకల ఉప్పలయ్య వివిధ గ్రామాల పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# పి. హెచ్. సి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, జూలై 11, మేజర్ న్యూస్ సూర్య :మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. సందర్భంగా సి హెచ్ ఓ భద్రయ్య మాట్లాడుతూ. జనాభా పెరుగుదల సమస్యలు, కుటుంబ నియంత్రణ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన కల్పించారు. కుటుంబ నియంత్రణ గర్భ నిరోధక మాత్రలు, గర్భ నిరోధక సాధన సేవల పంపిణీ అందుబాటులో ఉన్నాయన్నారు. ఆరోగ్య కేంద్రాలలో తల్లి మరియు శిశు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప వైద్యులు మరియు ఆరోగ్య సిబ్బంది, ప్రజలకు ఆరోగ్య సలహాలు సూచించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

చిట్యాల, జులై 11 మేజర్ న్యూస్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలును శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ కేకు కోసి కార్యకర్తలు పంచి పెట్టారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని బలోపేతానికి అతని కృషి మరువలేమన్నారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు నిధులను తీసుకు వచ్చి తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకు వెళుతున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ నాయకులు చెక్క నర్సయ్య, మండల మొగిలి గుండ సురేష్, సాద సదానందం, ఆనందం, వల్లాల ప్రవీణ్, కల్వచర్ల కిషోర్, చింతల రాజేందర్, రమేష్ చిలుముల చేరాలు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారినికి పొట్లపల్లి శ్రీధరరావు ఆర్థిక సాయం



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),జులై 11,మేజర్ న్యూస్(సూర్య):గత ఏప్రిల్ నెలలో 26 నుంచి 28వ వరకు నారాయణపేటలో జరిగిన సబ్ జూనియర్ షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పల్లగుట్ట ఉన్నత పాఠశాల విద్యార్థిని కోల సాయిప్రియ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈవిషయం పత్రికల ద్వారా తెలుసుకున్న చిల్పూరు దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధరరావు సాయి ప్రియను అభినందించారు. వచ్చే నెలలో బీహార్ లో జరగబోయే జాతీయస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనడానికి వెళుతున్న పేద కుటుంబానికి చెందిన కోల సాయిప్రియకు రు 6000 వేల ఆర్థిక సహాయం ప్రకటించి, తన వ్యక్తిగత సహాయకుని ద్వారా శుక్రవారం ఆర్థిక సహాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సాయి ప్రియ కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయుడు దేవ్ సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం పొట్లపల్లి శ్రీధర్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కస్తూరిబా పాఠశాల విద్యార్థినికి ఆర్థిక సహాయం



జఫర్ గడ్, జూలై 11 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రమైన జఫర్గడ్ లో ఉన్న కస్తూర్బా పాఠశాలకు చెందిన యాతం సంధ్యారాణి ఇటీవల ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడంతోపాటు ఎంసెట్లో కూడా ఉత్తమ ఫలితాలను సాధించడంతో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎంపీటీసీలు ఇల్లందుల స్రవంతి మొగిలి బాదావత్ దేవేందర్ నాయక్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ స్వప్న అన్నం బ్రహ్మారెడ్డికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కాట సుధాకర్ కుక్కల ఎల్లయ్య పాఠశాల ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ..





కేసముద్రం, జూలై 11: మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు,కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తో కలిసి శుక్రవారం పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు, ఈ పాస్ మిషన్ బ్యాలెన్స్,గోదాం బ్యాలన్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస రావు మాట్లాడుతూ.. ప్రతి డీలరు విధిగా రైతులకు, బిల్లులు ఇవ్వాలని, స్టాక్ బోర్డు మీద ప్రతిరోజు ఎరువులకు సంబంధించి న నిలువలను అప్డేట్ చేయాలని, కంపెనీకి సంబంధించిన ఓ ఫార్మ్ ఎరువుల లైసెన్స్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. కేసముద్రం మండలంలో ప్రైవేట్ ఎరువుల దుకాణాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,ఆగ్రో రైతు సేవా కేంద్రాలలో, శుక్రవారం వరకు 510 మెట్రిక్ టన్నుల యూరియా,100 మెట్రిక్ టన్నుల డిఏపి, 43 మెట్రిక్ టన్నుల ఎం ఓ పి, 113 మెట్రిక్ టన్నుల సింగిల్ సూపర్ పాస్పర్డ్, 612 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు తీసుకువెళ్లి ఎరువుల దుకాణాల్లో ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు. రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు యూరియాకు బదులుగా నానో యూరియాను వినియోగించాలని,అది కూడా యూరియా లాగా మాత్రమే పనిచేస్తుందని సూచించారు.మండలంలో సరిపడ యూరియా, ఇతర ఎరువులు ఉన్నా యని రైతులెవరు ఆందోళన చెందువద్దని వారు కోరారు.ఎవరైనా డీలరు,యూరియాను బ్లాక్ మార్కెటింగ్ తరలించిన,కృత్రిమ కొరత సృష్టించిన, ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు విక్రయించిన, అటువంటి ఎరువుల యాజమాన్యులపై 6ఏ కేసు తోపాటు ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారము శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయాధి కారి బి.వెంకన్న పాల్గొన్నారు.

# ఉర్దూ ఘర్ షాధీ ఖానా మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం..



## కృతజ్ఞతలు తెలిపిన ఉర్దూ ఘర్ షాధీ ఖానా మండల అధ్యక్షులు ఎండీ రజాక్ ఖాన్...

కేసముద్రం,జూలై 11:కేసముద్రం పట్టణ కేంద్రంలోని మస్జిద్ లో శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ తర్వాత నిర్వహించిన సమావేశంలో..ఉర్దూ ఘర్ షాధీ ఖానా కేసముద్రం మండల అధ్యక్షులు ఎండీ రజాక్ ఖాన్ మాట్లాడుతూ.. కేసముద్రం మండల ముస్లిం ప్రజల చిరకాల కోరిక ఉర్దూ ఘర్ షాధీ ఖానా మంజూరు చేసి రాష్ట్ర మంత్రుల ద్వారా శంకుస్థాపన చేయించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,రోడ్ ట్రాన్స్ పోర్ట్ జిల్లా సభ్యులు రావుల మురళి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కేసముద్రం మండల ముస్లిం ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు.ఈ సమావేశంలో మండల షాది ఖానా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలాల్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి ఎండి రఫీ,షాది ఖానా కమిటీ గౌరవ సలహాదారులు షేక్ హాశం, షేక్ ముజ్జు, కేసముద్రం మస్జిద్ ఏ రెహమానియా కమిటీ అధ్యక్షులు ఎండీ రఫీ ఖాన్,ఉపాధ్యక్షులు షేక్ అమీర్,ఎండి నయీం, కోశాధికారి ఎండి ఖలీల్, కమిటీ సభ్యులు మహమ్మద్ నవాజ్, నూరుద్దీన్, హఫీజ్, మహమ్మద్ ఖాసీం, మైనొద్దిన్, అంకుష్, ఇబ్రహీం,బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఒగ్గు కళాకారుడి కుటుంబానికి భరోసా

## బీర్ల సంఘం రూ.17 వేలు సాయం చేసిన ఒగ్గు.

జనగామ జిల్లా ప్రతినిధి జులై 11(సూర్య):-అనారోగ్యంతో మృతిచెందిన ఓ ఒగ్గు కళాకారుడి కుటుంబానికి బీర్ల సంఘం నాయకులు ఆర్థిక సాయం చేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జనగామ మండలం పసరమడ్ల గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు బోయిని అంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో ఒగ్గు కళాకారుల సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుత్తి కుషాకర్ ఆధ్వర్యంలో ఒగ్గు బీర్ల యూత్ విభాగం ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించారు. రూ.17 వేలు అందజేసి, వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కళారంగానికి అంజనేయులు చేసిన సేవలు మరువలేమని కుషాకర్ అన్నారు. కళాకారులకు ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గొరిగే వినయ్, చౌదరపల్లి కోటి, నంద రజనీ, బీదని



భరత్, గుత్తి శ్రీకాంత్, అర్జున్, కరుణాకర్, సోమన్న, హరీశ్, రాజు, బర్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతూ యువకుడి మృతి



భీమదేవరపల్లి, జూలై 11(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల శంకర్ (38) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శంకర్ మృతదేహాన్ని కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఓదార్చి, రూ.3 వేలు అందజేశారు. శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# ఎంపీడీవోగా తాటి సురేష్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



దేవరుప్పుల జూలై 11 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా తాటి సురేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన లక్ష్మీనారాయణ పదవి విరమణ పొందగా వారి స్థానంలో ఇక్కడే ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న తాటి సురేష్ కుమార్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నూతన ఎంపీడీవో గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందేంచే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని, అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవోను కలిసి అభినందనలు తెలిపారు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం




కేసముద్రం,జూలై 11: లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో,శ్రీ సత్య లైన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 800 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడంతోపాటు ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్, కంటి వైద్య నిపుణులు అఖిల్, గణేష్, సుమన్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పరికిపండ్ల సహజ, గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ హర్షిత,ఉపాధ్యాయినీలు ఇందిర,సరిత,రాజేశ్వరి, లలిత,ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు.





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జూలై 11.మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఆశీస్సులతో తెలంగాణకు అనేక నిధులు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురడం ఖాయమని,డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు.హామీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మాయ మాటలతో అధికారంలోకి వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఊకే రాంమూర్తి, వన్నం రామారావు, ఉపేంద్ర, శ్రీనివాస్, కురియాల చంద్రయ్య,లక్ష్మీపతి,రాంబాబు,నరేష్, ప్రేమ్ కుమార్,మహేష్,గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

### పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు.



జనగామ జిల్లా ప్రతినిధి. జులై 11(సూర్య):-జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా, శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో జనగామ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు పంతులు ప్రభాకర్ రావు మరియు జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ 29వ వార్డు బి.ర్.స్ మహిళ అధ్యక్షురాలు పంతులు రామేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పంతులు ప్రభాకర్ రావు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం పేదవారికి ఉచితంగా వైద్యాన్ని అందిస్తూ, విద్యలో రాయితీ అందిస్తున్న ఏకైక ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి అని కొనియాడుతూ, ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి గారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో,సాయి అరుణ్, నాగమణి పాల్గొన్నారు.

# ధరలు పెంచిన క్రషర్లను మూసివేయండి





**- తాసిల్దారు పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**

**- ఇందిరమ్మ గృహాలకు తక్కువ రేటుకు పోయకుంటే సీజ్ చేయండి అని అధికారులకు ఆదేశాలు జారి**

**- అధిక రేటుకు అమ్ముతున్న ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేయండి**

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

ఆత్మకూరు జులై 11 మేజర్ న్యూస్ (సూర్య): కోట్లు సంపాదిస్తున్న స్టోన్ క్రష్ యజమానులు ఇందిరమ్మ గృహాలకు తక్కువ రేటుకు కంకర పోయకుంటే మీరు ఏం చేస్తున్నారంటూ తాసిల్దారుపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ అధ్యక్షతన జరిగిన ఇందిరమ్మ గృహ నిర్మాణ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గ్రామాల వారిగా మంజూరైన గృహాలు ఎన్ని ? పునాదుల వరకు లేచిన గృహాలు ఎన్ని ముగ్గుపోయని గృహాలు ఎన్ని వివరాలను పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు స్టోన్ క్రషర్ యజమానులు అధిక రేటుకు కంకర పోస్తున్నారు ఈ విషయం స్థానిక తహసిల్దారు కు ఎంపీడీవోకు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్టోన్ క్రషర్ యజమానులు అధిక రేటుకు కంకర పోస్తుంటే మా నాయకుడు చెప్పినా ఎందుకు పట్టించుకోవడం లేదంటూ స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ గృహాలకు టన్నుకు 550 కంటే ఒక్క రూపాయి ఎక్కువ కూడా ఇవ్వద్దని స్టోన్ క్రషర్ యజమానులు సహకరించకుంటే వాటిని సీజ్ చేయండని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఇసుక 4000 రూపాయలకు పేపర్ లోడ్ ట్రాక్టర్ పొయ్యాలని లేకుంటే ట్రాక్టర్లను మూసి వేయండి అని సీఐ సంతోష్ కు ఆదేశించారు. గ్రామాలకు సమీపంలో ఉన్న చెరువులు కుంటలలో నుండి ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు 500 రూపాయలకే ట్రాక్టర్ మట్టిని తీసుకోవచ్చు అని ట్రాక్టర్ యజమానులు సహకరించాలన్నారు. లేనిపక్షంలో జెసిబి లను ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో పెట్టండి అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. పంచాయతీ కార్యదర్శులు పనిచేసే వారు అయితేనే ఇక్కడ ఉండండి నిర్లక్ష్యం చేస్తే జిల్లా దాటిస్తా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హెచ్చరిక. ఇందిరమ్మ కమిటీలతో కలిసి పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ గృహాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి పనులు చేయాలని నిర్లక్ష్యం చేస్తే నేను సహించనన్నారు. ఇందిరమ్మ గృహాలు బేస్మెంట్ పూర్తి కాగానే ప్రతి సోమవారం మీ అకౌంట్ లో పేమెంట్ పడుతుందన్నారు .ఇంజనీరింగ్ అధికారులు కూడా పర్యవేక్షిస్తూ పనులను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దారు జగన్మోహన్ రెడ్డి, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ పెద్దాపురం సొసైటీ వైస్ చైర్మన్ అంబటి రాజస్వామి, మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు, మండల సమన్వయ కమిటీ ఎనక తల రవీందర్, ముద్దం సాంబయ్య బోరిగం స్వామి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి ,మండల అధికార ప్రతినిధి అబుదుల్ గఫూర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, మాజీ సర్పంచ్లు పరువత గిరి రాజు కంచ రవికుమార్ , మందపల్లి ప్రసాద్ ,మాజి ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ ఉప సర్పంచులు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**మొక్కలు నాటడం కాదు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

ఆత్మకూరు మండలంలో ప్రతి గ్రామంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత పంచాయతీ కార్యదర్శులు అధికారులు తీసుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారుస్తే సహించేది లేదన్నారు. గతంలో నాటిన మొక్కలు ఎన్ని ఇప్పుడు నాటే మొక్కలు ఎన్ని బ్రతికున్న మొక్కలు ఎన్ని పూర్తి వివరాలు తీసుకున్న తర్వాత మీతో మాట్లాడుతానని ఎమ్మెల్యే అన్నారు

# విద్యుత్ సమస్యలపై ,రైతుల కోసం పొలం బాట.



**-కరెంటు టెక్నికల్ డిఈ హీరా లాల్.**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 11.మండలంలోని బయ్యారం గ్రామంలో రైతుల విద్యుత్ సమస్యలపై పొలంబాట కార్యక్రమంలో బయ్యారం విద్యుత్ శాఖ ఏఈ సుమన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా టెక్నికల్ డిఈ హీరాలాల్ పాల్గొని మాట్లాడుతూ రైతులు పొలంలోని విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగిన విద్యుత్తు లైన్లు కిందకు వేలాడుతూ కనిపిస్తున్న వాటిని విద్యుత్ అధికారులకు సమస్యను వివరించి పరిష్కరించుకోవాలని విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు అనేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.రైతుల విద్యుత్ మోటార్లకు విధిగా కెపాసిటర్లను ఉపయోగించి నాణ్యమైన విద్యుత్ ను పొందవచ్చు.లైన్ లోపాలను కొత్త పోల్స్ వేసుకొని సరి చేసుకోవాలనీ,డిమాండ్ సైడ్ మేనేజ్మెంట్ చర్యలు అవసరం మేరకు ఉపయోగించుకోవాలన్నారు.వ్యక్తిగత భద్రత కోసం విద్యుత్ వినియోగంలో ఎర్తింగు ను విధిగా ఉపయోగించుకోవాలి.విద్యుత్ మోటార్లు,గృహోపకరణాల వాడకంలో వైర్ జాయింట్ లేకుండా పటిష్ట భద్రతాపరమైన చర్యలు తీసుకొని జాగ్రత్తలు వహించాలనీ అనుభవం లేని అజాగ్రత్తగా విద్యుత్ రిపేరు పనులు చేయరాదని అన్నారు.విద్యుత్ ప్రమాదాల సమయంలో విద్యుత్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 ను వినియోగదారులు ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,విద్యుత్ శాఖ సిబ్బంది,వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

### అలుగు కట్ట కబ్జాతో దారి మూసివేత

**- మా పోలానికి వెళ్లకుండా ఇబ్బందులు**

**- క్షేత్ర స్థాయిలో సర్వే జరిపి న్యాయం చేయాలి**

**- బాధిత రైతు మద్ది వెంకట్ రెడ్డి**



మరిపెడ,జూలై 11,మేజర్ న్యూస్(సూర్య):40ఏళ్లుగా ఉన్న అలుగు కట్టను తొలగించి అక్రమంగా కంచె వేసి కింది పొలానికి వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని మరిపెడ మండలం గుండెపుడి రైతు మద్ది వెంకట్ రెడ్డి కోరారు.శుక్రవారం మీడియా ముఖంగా రైతు దారి కోసం పడుతున్న ఇబ్బందులను వెల్లడించారు.గుండెపుడి గ్రామానికి చెందిన రైతు మద్ది వెంకట్ రెడ్డికి సర్వే నెం 218,217,305 లలో 2ఎకరాల పొలం తండ్రి ద్వారా సంక్రమించింది.తన వ్యవసాయ క్షేత్రానికి ఏళ్ల తరబడిగా పై గెట్టు దారుడైన యామిని పుల్లయ్య(లేటు) వ్యవసాయ క్షేత్రానికి, అలుగుకు ఆనుకుని ఉండే కట్ట మీదుగా దారి కలదని, దానిగుండానే పొలానికి వెళ్లి సాగు చేసుకునేవారని తెలిపారు.అయితే పుల్లయ్య కుమారుడు యామిని శ్రీధర్ సదరు అలుగు కట్ట,తన వ్యవసాయక్షేత్రానికి ఉన్న దారిను అక్రమంగా చదును చేసి రాత్రికి రాత్రే ఫెన్సింగ్ వేసి కబ్జా చేశాడని ఆరోపించారు.ఇదేమిటని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతూ ధన బలంతో చట్టాలను,న్యాయాలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆరోపించారు.రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామస్థులను,సరిహద్దు రైతులను విచారించి,సర్వే జరిపించి తనకు న్యాయం చేయాలని వాపోయాడు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంతింటి కల నెరవేస్తుంది



జనగామ జిల్లా ప్రతినిధి.జులై 11(సూర్య):-జనగామ స్థానిక వీవర్స్ కాలనీ 12 వార్డు నందు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నసొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరుందని తన స్తలం లో ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసిన బిట్ల అంజమ్మ మరియు పళ్ళ రమ కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అన్నారు. ఇట్టి కార్యక్రక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు 12 వార్డు అధ్యక్షులు వంగ యుగేందర్ 11 వ వార్డు అధ్యక్షులు ఎనగందుల వెంకటేష్ మరియు నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్, బొంతపలి వెంకటేష్, కాముని సమ్మయ్య, కుడికాలు రాజు , ఎనగందుల వెంకటేశ్వర్లు, బిర్రు సత్యనారాయణ. పిట్టల శ్రీను,పళ్ళ శ్రీను, గోలి శ్రీను, కందగట్ల సోమయ్య తదితలు పాల్గొన్నారు

# ఏజన్సీలో వ్యాపారస్తుల జీరో దందా,విచ్చలవిడి వడ్డీ దోపిడీని అరికట్టాలి.





**-సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గౌని ఐలయ్య.**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 11.బయ్యారం,గంగారం,కొత్తగూడ తదితర మండలాల ఏజన్సీ గ్రామాలలో వడ్డీ వ్యాపారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని, అమాయక ఆదివాసీ,గిరిజన రైతు కుటుంబాలను అప్పుల ఊబిలోకి దించి వారిని కోలుకోకుండా చేస్తున్నారని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు.ఈరోజు బయ్యారం మండలం కంబాలపల్లిలో జరిగిన ఏజన్సీ రైతుల సదస్సులో ఐలయ్య ప్రసంగిస్తూ వ్యాపారుల ఆగడాలు అంతా యింతా కాదని, వీరి వలలో చిక్కిన వారు బయటకు రాలేక చివరకు ఉన్న భూములను అమ్ముకునే కాడికి నెట్టబడుతున్నారని అన్నారు.విత్తనాలను వ్యాపారులే రైతులకు సరఫరా చేస్తున్నారని,వీటికి బిల్లులు కూడా యివ్వకుండా నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టడం వలన దిగుబడి రాక రైతులు నష్టపోయినా కొనుగోలు బిల్లులు లేనందున నష్టపరిహారాన్ని అడిగే హక్కు కూడా వారికి లేకుండా పోతుందని అన్నారు. వ్యాపారులే రైతుల పాసు బుక్కులు తీసుకెళ్ళి సొసైటీనుండి ఎరువులను తెచ్చుకొని వాటిని అదే రైతులకు అదనపు ధరకు విక్రయిస్తున్నారని, పురుగు మందులకు,కలుపు మందులకు కూడా బిల్లులివ్వటంలేదని,వీటన్నిటికీ అధికధరలు,అపరాధ వడ్డీలు వేసుకొని రైతు పంటను వీరే తీసుకొని అందులో నుండి రికవరీ చేసుకొంటున్నారని అన్నారు.పంట దిగుబడికి ఒకటిరెండు నెలల ముందు ఇచ్చే ఎరువులకు,పురుగు మందులకు కూడా 6 నెలల వడ్డీ తీసుకొంటున్నారని, పంటకు పెట్టుబడి పెడుతున్నందున రైతు పంటను వేరే చోట అమ్మనీయకుండా బయట మార్కెట్ కంటే క్వింటాలుకు 100,200 తక్కువ రేటుకు వీరు పంటను కొంటున్నారని, అధిక వడ్డీ, అపరాధ వడ్డీతో సహా రాబట్టుకొని మిగిలిన డబ్బులను కూడా సకాలంలో యివ్వకుండా నెలల తరబడి ఆలశ్యం చేసి వారి వ్యాపారాల రొటేషన్ కు వాడుకొంటున్నారని విమర్శించారు. రైతులు బోర్ వేసుకోవాలంటే వ్యాపారస్తుడే బోరుబండిని మాట్లాడి వేయిస్తాడని, ఆబోరుకు కావాల్సిన మోటార్ ను యీయనే యిపిస్తాడని, వీటీ ఖర్చుకు డబల్ రేటు వేసుకొని, వాటికి వడ్డీ వేసుకొని రైతుల పంటలనుండి జమ చేసుకొంటాడని అన్నారు. యింకా కొందరు వ్యాపారులు ఖండామానుల దోపిడీకి కూడా పాల్పడుతున్నారని, వీరి దోపిడీ దందా గురించి ఎవరికైనా చెబితే వారికి పెట్టుబడి పెట్టబోమని బెదిరిస్తుంటారని, వడ్డీ వ్యాపారం,పంటల కొనుగోలు వ్యాపారం చేస్తున్న వీరెవరికి లైసెన్సులు లేవని అన్నారు. కోట్ల రూపాయల జీరో వ్యాపార దందాకు పాల్పడుతున్న వీరి దోపిడీని ప్రభుత్వాధికారులెవరూ పట్టించుకోవటం లేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అడ్డూ అదుపూ లేకుండా సాగతున్న ఈ దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. గతంలో విప్లవ పార్టీ ఆధ్వర్యంలో రద్దయిన వడ్డీ వ్యాపారుల దోపిడీ తిరిగి తలెత్తడమే కాకుండా ఏజన్సీ వాసులను పీల్చి పిప్పి చేస్తున్నదని, ఈ దోపిడీని అరికట్టడానికి ఏజన్సీ రైతాంగం ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. గిరిజన ఆదివాసి రైతులను తమ కంబధ హస్తాల్లో బందించి, వారిని నిలువు దోపిడీ చేస్తున్న జీరో వ్యాపారుల దందాను అడ్డుకోవటానికి దశల వారీ ఆందోళనకు సిద్ధం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు,ప్రజలకు పిలుపునిచ్చారు.పార్టీ డివిజన్ నాయకులు బానోత్ నర్సిహా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో బండారి ఐలయ్య,నందగిరి వెంకటేశ్వర్లు,యాకన్న, మోకాళ్ళ మురళీ క్రిష్ణ,పూనెం బిక్షం ప్రసంగించారు.అనంతరం కంబాలపల్లిలో ప్రదర్శన నిర్వహించారు.మేకపోతుల నాగేశ్వరరావు,రాకేష్,గంగారపు బిక్షపతి,చింతా క్రిష్ణ, కుక్కమూడి జనార్ధన్,అవిరె నారాయణ, చందు వీరన్న,శోభన్,భూక్యా రాము,బానోత్ హెూళీ,పూనెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీపీఐ యు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం..



కేసముద్రం, జూలై 11: అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పౌర హక్కుల పరిరక్షణ-ఓంకార్ పాత్ర అనే అంశంపై కార్యక్రమం చేపట్టాలని పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో ఎంసీపీఐ యు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిం చారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం సీనియర్ నాయకులు బొబ్బల యాకుబ్ రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని మూడవ భాగంలో ఆర్టికల్ 14 నుండి 20 వరకు పొందుపరిచిన స్వేచ్ఛ, సమానత్వం ప్రాథమిక హక్కులను కాలరాస్తూ జీవించలేని స్థితికి నెట్టివేస్తున్నారని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం ఆదివాసులను మావోయిస్టులను ఎన్ కౌంటర్ పేరుతో చంపేసి పౌర హక్కుల పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు.అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ పౌర హక్కుల పరిరక్షణపై అసెంబ్లీలో సుమారు రెండు గంటల పాటు మాట్లాడి ప్రజా పోరాటాల పరిరక్షణకై గలమెత్తి చట్టసభలకు వన్నె తెచ్చే విధంగా మాట్లాడి ఎన్ కౌంటర్ లకు వ్యతిరేకంగా భార్గవ కమిషన్ వేయించి,పౌర హక్కుల రక్షణ కోసం పోరాటం చేశారని అన్నారు. ప్రమాదంలో ఉన్న పౌర హక్కులను కాపాడుకునేందుకు వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎంసిపిఐ(యు )జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎం సిపిఐ (యూ) జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సిపిఎంఎల్ మాస్ లైన్ ఆవులకట్టయ్య,అంబేద్ర్ సంఘం జిల్లా నాయకులు మందుల కృష్ణమూర్తి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు బిర్రు యుగేందర్, పద్మశాలి సంఘం నాయకులు సామల నర్సయ్య,బీసీ జాక్ మండల చైర్మన్ కొలిపాక వెంకన్న,కటకం బుచ్చిరామయ్య ఎంసీపీఐయు జిల్లా నాయకులు, సిపిఐ నాయకులు ఎండీ ఇమామ్, హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల మహా గర్జనసభను విజయవంతం చేయాలి

## విహెచ్పిఎస్ జిల్లాప్రధానకార్యదర్శిచెడుపాక లక్ష్మణ్

## సన్నాహకసభకు అధికసంఖ్యలో తరలిరావాలి.....



నెల్లికుదురు జూలై 11 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందువికలాంగులకు ఇచ్చిన హామీలనువెంటనే అమలు చేయాలని విహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెడుపాక లక్ష్మణ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోముఖ్య అతిథిగామండల ఇన్చార్జ్ పోలేపాక ప్రవీణ్ హాజరై మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తమమేనిఫెస్టోలో పెట్టిన వికలాంగుల హామీలను వెంటనేఅమలుపరచాలని వృద్ధులు వితంతువులకు ఇచ్చే రెండువేలపెన్షన్ ని4000 చేయాలని,వికలాంగులకు 6000 పెన్షన్ పెంచాలనిడిమాండ్ చేశారు.మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పడినటువంటివికలాంగుల హక్కుల పోరాట సమితిరాష్ట్ర ప్రభుత్వానికి 25 అంశాలనుతెలియజేసిందనిఅన్నారు.ఆగస్టు 13న హైదరాబాద్ కేంద్రంగా జరిగే వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలని, మండలంలోని వితంతువులు,వృద్ధులు,వికలాంగులు,ఇతరపెన్షన్ దారులుజులై13న జరిగేజిల్లాసన్నాహక సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి సీనియర్నాయకులుబీర్రు యాకయ్య,ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షుడు తుళ్లవెంకన్న,వి హెచ్ పి ఎస్ నాయకులుహెచ్ వెంకన్న,ముప్పట్లజ్యోతి,పిడుగు హైమ,జక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ నాయకులుచెడుపాక వెంకన్న,హెచ్ అశోక్,గాదే ప్రభాకర్,తూళ్ళ చిన్న వెంకన్న,సైదులు,ప్రమోద్, బెల్లంపల్లి వెంకన్న,ఇసంపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం




కేసముద్రం,జూలై 11: లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో,శ్రీ సత్య లైన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 800 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడంతోపాటు ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్, కంటి వైద్య నిపుణులు అఖిల్, గణేష్, సుమన్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పరికిపండ్ల సహజ, గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ హర్షిత,ఉపాధ్యాయినీలు ఇందిర,సరిత,రాజేశ్వరి, లలిత,ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# కుల,మతాల వారిగా ఉన్న గురుకుల వ్యవస్థను రద్దుచేసి గ్రామాల్లో ఉండే ప్రభుత్వ పాఠశాలలనే బలోపేతం చేయాలి...




## టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి..

## టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు ల నేతృత్వంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం..

కేసముద్రం, జూలై 11,గ్రామాలలో ఉండే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా, అధికారంలోకి వచ్చిన ప్రతీ ప్రభుత్వం గురుకుల పాఠశాలల పై మోజు చూపించడం తగదని, వీటిని రద్దు చేసే దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం టిపిటి ఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజుల నేతృత్వంలో మూడవ రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పులి చింత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం కుల,మతాల వారిగా గురుకులాలను తీసుకొచ్చి కుటుంబాల నుంచి పిల్లల్ని దూరం చేయడం తగదని, వెంటనే వాటిని రద్దు చేయాలని,గ్రామ గ్రామాన అర్హత, అనుభవం కలిగిన నిష్ణాతులైన ఉపాధ్యాయు లు ఉండే ప్రభుత్వ పాఠశాలలనే బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు అందరూ తమ గ్రామంలో ఉండే ప్రభుత్వ పాఠశాలకే తమ పిల్లల్ని పంపాలని , అప్పుడు మాత్రమే పిల్లలు తమ కళ్ళ ముందు పెరుగుతారని, వారి ఆరోగ్యాన్ని, ప్రవర్తనను చక్కదిద్దే అవకాశం దొరుకుతుం దని,ఆ క్రమంలోనే పిల్లలకు తల్లిదండ్రులకు మధ్య ప్రేమ, అను రాగాలు,ఆప్యాయతలు ఏర్పడతాయని, బాధ్యతలు తెలుస్తాయని హితువు పలికారు.బట్టి చదువులను ప్రోత్సహించే అవగాహనను విస్మరించే ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు పిల్లలను పంపించి డబ్బులను, వారి అందమైన జీవితాన్ని వృధా చేయరాదని అన్నారు. కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ మూడో రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెనుగొండ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల తో పాటు,యుపిఎస్ బేరువాడ,అన్నారం, ఎంపీపీఎస్ మర్రితండ, చెరువు ముందు తండ, వాచ్య తండా, గొప్య తండా,నరసింహుల గూడెం,బోడ మంచ్య తండా,గుడితండా,రేకుల తండా, రాజీవ్ నగర్ కాలనీ,సర్వాపురం,రంగాపురం,ధన్నసరి, అమీనా పురం మాతృతండా, గాంధీనగర్, తాళ్ల పూసపల్లి, ధర్మారం తండ ప్రాథమిక పాఠశాలలను సందర్శించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నన్నపురాజు నరసింహరాజు, ఉపాధ్యక్షులు,పూర్వ బాధ్యులు అంజన్న, కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్ కుమార్, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ మహిళలపై అనుచితమైన వ్యాఖ్యలు చేసిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి రాజేష్ పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.తుడుం దెబ్బ



కొత్తగూడ, జూలై 11 (మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలో నీ ముస్మి గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళలపై అనుచిత వాక్యాలు చేసిన కొత్తగూడ రేంజ్ పోగుళ్ల పల్లి సెక్షన్ ఆఫీసర్ అలుగునూరి రాజేష్ పై అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలనీ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది.ఈ సందర్భంగా తుడుం దెబ్బనాయకులు మాట్లాడుతూ ముస్మి గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళలు %=ాఖీ=% పట్ట ఉన్న తమ భూమిలో వ్యవసాయం చేయడం కోసం పుల్ల వేరుతుండగా అక్కడికి వచ్చిన ఫారెస్ట్ బేస్ క్యాంపు లూనావత్ పరమేష్ అతనికి ఫోన్ చేసి ఆదివాసీ మహిళలకు ఫోన్ ఇవ్వమని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ అసభ్య పద జాలంతో కులం పేరుతో దుశిస్తూ మీరు కోయ వాళ్ళు నన్ను ఎం చెయ్య లేరు.మీ మగవాళ్ళు కూడా ఎం చేయలేరు, మీ మగవాళ్లపై కేసులు పెట్టి జెలుకి పంపిన" అది గుర్తించు కొండి అంటూ నానా భూతులు తిడుతూ మాట్లాడం జరిగింది.ఈ విషయం గురుంచి ఆదివాసీ మహిళలు వాళ్ళ మొగవాళ్లకు చెప్పడం తో వాళ్ళు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అడగగా " నిను మాట్లాడింది తెలంగాణ బాషా అది మీకు అర్ధం కాదు" అని హేళనగా మాట్లాడం జరిగింది.కొత్తగూడ మండలం తెలంగాణ రాష్టం లో లేదా అని తుడుం దెబ్బ నాయకులు ప్రశ్నించారు. ఆదివాసీ మహిళలపై అనుచ్చితంగా మాట్లాడం, ఆదివాసీ లను ఆఫీస్ లో బంధించి కొట్టిన సందర్భ%శీ%,గతంలో ఇదే సెక్షన్ ఆఫీసర్ తన యూనిట్ పరిధిలో తునికాకు అక్రమ రవాణా చేస్తూ %ణజవీ% దొరికిన దంట్లో తన పాత్ర కూడా ఉందని, తునికి ఆకు బోనస్ కోసం తునికకు కాంట్రాక్టర్ కుటుంబ సభ్యులు తునికి ఆకు కోయకున్నా కోసి నట్టు %శీఅశ్రీఱఅవ% లో పేర్లు కూడా నమోదు చేపించారు అని ఆరోపించారు.ఇంతటి ఆగత్యలకు పాల్పడుతున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పై అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయకపోతే "తుడుం దెబ్బ"ఆధ్వర్యంలో %ణఖీూ% ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరుగుతుంది అని హెచ్చరించారు.ఈకార్యక్రమం లో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూర్క యాదగిరి, తుడుం దెబ్బ నాయకులు సిద్ద బోయిన లక్ష్మీ నారాయణ, పెనక సతీష్, అయిల బోయిన కాంతారావు, నరేష్, గట్టి రమేష్, సురేష్, క్రిష్ణ, పద్మ, సుశీల, సుజాత, మణెమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు కనీస సామర్థ్యాలు పెంపొందించాలి.
## మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ.







కొత్తగూడ జులై 11 (మేజర్ న్యూస్ (సూర్య)ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు 45రోజుల సంసిద్ధత పాఠాలను సకాలంలో పూర్తి చేసి కనీస సామర్థ్యాలనుపెంపొందించాలని మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం రోజు కోనాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి బోధన తీరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం,ప్రధానోపాధ్యాయులు వాసం పాపయ్య స్వంత ఖర్చులతో కొనుగోలు చేసిన చూచిరాత కాపీలను ఎం ఈ ఓ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీకళ, సీ ఆర్ పి లూనావత్ వెంకన్న పాసల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి పనులు
## .... బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి



నెల్లికుదురు ఫిబ్రవరి,11 మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామ గ్రామాన అభివృద్ధి చెందుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యదల్ల యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్వతమ్మ గూడెం లో వేద పండితులు కపిలవాయి నరసింహమూర్తి వేదమంత్రాలతోకొబ్బరికాయలు కొట్టి సిసి రోడ్డు పనులను ప్రారంభం చేశారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సహాయ సహకారాలతో గ్రామంలో గల్లి గల్లి కి మూల మూలకు మట్టిరోడ్లుఉండకూడదనెలక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఐదు లక్షల ఎన్ ఆర్ జిఎస్ నిధులతో మట్ట యాకూబ్ రెడ్డి ఇంటి నుండి జిల్లాక భద్రయ్య ఇంటి వరకు రోడ్డును పోసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నిదానపల్లి ప్రవీణ్, నాయకులు తోట యాకయ్య

# గ్రాండ్ గా కేంద్ర మంత్రి బండి జన్మదిన వేడుకలు





- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ
- కార్పొరేట్ స్థాయి నుండి కేంద్ర మంత్రి వరకు ఎదిగిన బండి
- బండి రాజకీయ ప్రయాణం కార్యకర్తలకు ఎంతో స్ఫూర్తిదాయకం
- కష్టపడి పని చేస్తే గుర్తింపు ఉంటుంది అనడానికి బండి సంజయ్ నిదర్శనం -ర్యాకం శ్రీనివాస్

కమలాపూర్ జూలై 11 మేజర్ న్యూస్ సూర్య :- భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ భారతీయ జనతా పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఒక సామాన్య కార్యకర్త నుండి జాతీయస్థాయి నాయకునిగా కేంద్ర మంత్రిగా ఎదగడం ఆయన జీవిత ప్రయాణం ఎంతోమంది కార్యకర్తలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పాదయాత్ర పేరుతో పల్లెల్లో తిరిగి బిజెపికి మైలేజ్ తీసుకువచ్చారని కొనియాడారు. కష్టపడి పని చేసే నిజాయితీ కలిగిన కార్యకర్తలకు కేవలం భారతీయ జనతా పార్టీలోనే సరైన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యకర్తలకు భరోసా కల్పించడంలో బండి సంజయ్ ఎప్పుడు ముందుంటారని, కష్టం వచ్చిందని తలుపు తడితే ఆ కష్టాన్ని తీర్చి పంపించే గొప్ప మనసున్న వ్యక్తి బండి సంజయ్ కుమార్ అని కొనియాడారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బండి సంజయ్ కుమార్ ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆ అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు భూపతి ప్రవీణ్, తుమ్మ శోభన్ బాబు, బండి కోటేశ్వర్, ఎండి రాజ్ మహమ్మద్, ఇనుగాల రత్నాకర్, జక్కుల రమేష్, పోలోజు రాజేశం, గొర్రె మధుసూదన్ రెడ్డి, చేరాల రాంబాబు, చెరిపెల్లి రతన్ కుమార్, బోయిని సుభాష్, రాజేశ్వరరావు, ఆకినపల్లి రవీందర్, అబుదాపురం రామారావు, బుర్ర కుమారస్వామి, చిట్టి సుందరయ్య, శనిగరపు సంపత్, మేడిపల్లి రాజు, పిసాల రవీందర్, మేకల ఓదెలు, గుర్రం సురేష్, పుస్కూరి రాంబాబు, రావుల ఆకాష్, తోట రాంప్రసాద్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# వెలికట్టే పాఠశాలకు సీసీ కెమెరాలు బహూకరణ



- దాతను అభినందించిన అధికారులు
- ఎంఈఓ బుచ్చయ్య, హెచ్ఎం శ్రీను బాబు

తొర్రూర్ (సూర్య న్యూస్) జూలై 11, మండలంలోని వెలికట్టే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలికట్టకు 20వేల రూపాయల విలువ గల సీసీ కెమెరాలను వెలికట్ట గ్రామస్తులు దీకొండ శ్రీనివాసు లక్ష్మీ టెంట్ హౌస్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోగు శ్రీను బాబు మండల విద్యాధికారి మహంకాళి బుచ్చయ్య ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉమాదేవి పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు అనుకూల వెంకన్న గౌడ్ దొడ్డ శ్రీనివాస్ కొమ్ము ప్రభాకర్ ఎద్దు మల్లేష్ దీకొండ ఎల్లా గౌడ్ పల్లె మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఉపాధ్యాయులు దీకొండ శ్రీనివాసు ను అభినందించారు.

# పాముపోడ తెగులుపై బేయర్ ఫెలుజిత్‌తో ద్వంద్వ దెబ్బ రైతులకు ఉపశమనం




వరంగల్ మేజర్ న్యూస్ : వరి పంట రైతులకు తలనొప్పిగా మారిన పాముపోడ తెగులు నియంత్రణకు బేయర్ సంస్థ నుంచి కొత్త పరిష్కారం వచ్చింది వ్యవసాయం జీవశాస్త్ర రంగాల్లో దశాబ్దాల అనుభవం కలిగిన బేయర్ కంపెనీ రెండు ప్రత్యేక క్రియాశీలక పదార్థాలైన పెన్‌ఫ్లూఫెన్ టెబుకోనజోల్‌ల సమ్మేళనంతో రూపొందించిన ఫెలుజిత్ ను విడుదల చేసినట్టు ప్రకటించింది ప్రతి సంవత్సరం పాముపోడ తెగులు దాడి వల్ల రైతులు 10 నుంచి 30 శాతం దిగుబడిని కోల్పోతున్నారని భూగర్భ భాగాలను దెబ్బతీసే ఈ శిలీంద్రం వేరు పాడైపోయి పైభాగం పూర్తిగా ఎండు పోయే ప్రమాదం ఉన్నందున రైతులు పలు రకాల మందులు వాడినా పూర్తి నియంత్రణ సాధించలేకపోతున్నారని తెలిపింది బేయర్ రూపొందించిన ఫెలుజిత్ ద్వంద్వ క్రియ ఫార్ములాతో ఒకే స్ప్రేతో రెండు విధాలుగా పాముపోడను నియంత్రించగలదని చెప్పింది పెన్‌ఫ్లూఫెన్ నేలలో వ్యాధి ఉద్భవాన్ని అడ్డగడుతూ టెబుకోనజోల్ మొక్క మొత్తం భాగాలకు రక్షణ ఇస్తుందని వివరించింది మార్కెట్‌లోని ఉత్పత్తుల కంటే రెండు రెట్లు అధిక ప్రభావం చూపగలదని రైతులు ఒక్కసారే స్ప్రే చేసి అనేక రకాల మందులు వాడాల్సిన అవసరం లేకుండా సమయం ఖర్చు శ్రమలను ఆదా చేసుకోవచ్చని తెలిపింది ఫెలుజిత్ విడుదల సందర్భంగా బేయర్ క్రాప్ సైన్స్ విభాగం కమర్షియల్ లీడ్ మోహన్ బాబు రైతుల సమస్యలను పరిశీలించి ద్వంద్వ క్రియ ఫార్ములా రూపకల్పన చేశామని ఇది తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించడానికి ఉపయోగపడుతుందని ప్రపంచ ఆహార భద్రతలో వరి కీలకమైన సమయంలో రైతులకు ఉపశమనం ఇస్తుందని అన్నారు పాముపోడ కు ప్రధాన కారణమైన రైజోక్టోనియా శిలీంద్రం నీరు నిలిచే పొలాల్లో వేగంగా వ్యాపిస్తుందని పూతకు ముందు దశలో దాడి జరిగితే పంటను పూర్తిగా నాశనం చేసే ప్రమాదం ఉండటంతో నాడే నియంత్రణ ప్రారంభించడం కీలకమని తెలిపారు బేయర్ ఫెలుజిత్ 320 మి.లీ 1 లీటర్ సైజుల్లో జూలై నుండి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ పశ్చిమబెంగాల్ ఒరిస్సా పంజాబ్ హర్యానా బిహార్ వంటి వరి పండించే రాష్ట్రాల్లో లభిస్తుందని వివరించారు

## పాపయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



ఏనుమామూల, జూలై 11, మేజర్ న్యూస్ సూర్యనగరంలోని 14 డివిజన్ ఏనుమాముల ముసలమ్మ కుంట ఫేస్ వన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సామల పాపయ్య శుక్రవారం మృతి చెందారు. అతనికి ఒక కూతురు కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల అనుసారంగా వారి నివాసానికి వెళ్లి భౌతికాయానికి పూలమాలవేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డెవలప్మెంట్ కాలనీ అధ్యక్షుడు కాశెట్టి కమలాకర్,వడ్లకొండ తిరుపతి,ఇందిరమ్మ కమిటీ మెంబర్ యాసారపు ఏకామ్రాచారి, దస్రు నాయక్, బూర రవి, తాటి రాజన, ఊరుగొండ రవి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ గృహ నిర్మాణ ఆవరణలో ఇంకుడు గుంత నిర్మించుకోవాలి







**- గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి**

**- గ్రామంలో ప్రతి వారంలో ఒక రోజు దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి**

**- పంచాయతీ కార్యదర్శులకు సూచించిన ఎంపీడీవో గుండె బాబు**

కమలాపూర్ జూలై 11 మేజర్ న్యూస్ సూర్య :- ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా పంచాయతీ కార్యదర్శులు వారికి అవగాహన కల్పించాలని ఎంపీడీవో గుండె బాబు సూచించారు. శుక్రవారం కమలాపూర్ మండలంలోని కొత్తపల్లి, కన్నూరు, భీంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు విడతలుగా లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని బెస్మెంట్ పూర్తి అయిన వెంటనే లక్ష రూపాయలు,గ్రూప్ లెవల్ పూర్తయిన తర్వాత లక్ష ఈ,స్లాబ్ వేసిన తరువాత రెండు లక్షలు,ఇల్లు నిర్మాణం పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు జమ అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కచ్చితంగా ఇంకుడు గుంట నిర్మించుకోవాలని, ఇంటి పరిసరాలలో మొక్కలు నాటాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ సానిటేషన్ నిర్వహణ, నర్సరీలు, ప్లాంటేషన్స్, ఉపాధి హామీ పనుల పై ఆరా తీశారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి డ్రైనేజీ లో బ్లీచింగ్ వేయించాలని డ్రైనేజీ చివర కూడా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. వారంలో ఒకరోజు తప్పనిసరిగా దోమల నివారణకు అన్ని వాడల్లో ఫాగింగ్ చేయాలని, నర్సరీలలో ఉన్న మొక్కలు అన్నింటిని రెండు రోజులలో పంపిణీ పూర్తి చేసి రిజిస్టర్లను అప్డేట్ చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శులు శైలజ, రాజు, ఝాన్సీ, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి సర్వత్ర కృషి చేస్తున్నప్రభుత్వ సలహాదారుడు వేం



**.....కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుప్రభాకర్ వేం నరేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్న మండల నాయకులు.....**

నెల్లికుదురు జూలై11 మేజర్ న్యూస్(సూర్య) మండల అభివృద్ధి పనులకు సర్వత్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవరెడ్డి,మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లతో కలిసి మండల అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,ఎంపీపోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి సహాయ సహకారాలతోరాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ దృష్టికిమండల అభివృద్ధి పనులనుతీసుకెళ్లగావారి కృషితో మండల కేంద్రంలోనినూతన విశ్రాంతిభవనం, షాపింగ్ కాంప్లెక్స్ కొరకుమూడు కోట్ల 35 లక్షలతో మంజూరు చేయించడంహర్షనీయమని అన్నారు. మండలప్రజలందరితరపునవారికి కృతజ్ఞతలు తెలుపుతూ,గత ప్రభుత్వాలుప్రజలను పరిపాలించాయికానీప్రజలఅభివృద్ధినిపట్టించుకోలేదని విమర్శించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 పడకలను ఏర్పాటుచేసి రోగులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు,కిషన్ రావు,గ్రామశాఖ అధ్యక్షులు ఇసంపల్లి వెంకటేశ్వర్లు,యాసంవెంకన్న, పల్లె యాకయ్య,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా నాయకురాలుజాన్పాడ్ మంగమ్మ,పయ్యావుల బిక్షం,ఆకుల కొమురయ్య,ఆకుల నర్సయ్య,కిషన్, నిదానపెల్లి ప్రవీణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు



శాయంపేట, జూలై 11, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో పద్మశాలి కుల ఆరాధ్యుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు మండల కేంద్రంలోని పద్మశాలి నాయకులు నడుం బిగించారు. ఈ సందర్భంగా శుక్రవారం తెలంగాణ ప్రాంత పద్మశాలి మండలాధ్యక్షులు వంగరి సాంబయ్య మాట్లాడుతూ శాయంపేట మండల కేంద్రంలో 70 శాతం గా ఉన్న పద్మశాలి కులస్తులు కలిసికట్టుగా ఏర్పడి పద్మశాలి కుల ఆరాధ్యుడు, దిశా నిర్దేశకర్త అయినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని మండల ప్రధాన కూడలిలో విగ్రహ ఏర్పాటు చేసి ప్రతిష్టాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. విగ్రహ ఏర్పాటుకు పద్మశాలి కుల పెద్దల నుండి విరాళాలు సేకరిస్తున్నామని, పెద్ద మనసు చేసుకొని మన కుల ఆరాధ్యుడైనటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు పద్మశాలి కులస్తులంతా సహాయ సహకారాలు అందజేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల శాయంపేట గ్రామ శాఖ అధ్యక్షులు బాసని ప్రకాష్, జిల్లా నాయకులు బాసని బాలకృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు బాసని సాయి తేజ, మండల నాయకులు చిందం రవి, దిడ్డి ప్రభాకర్, బూర లక్ష్మీనారాయణ, గొట్టిముక్కుల రమేష్, సామల బిక్షపతి, రంగు మహేందర్, తుమ్మ ప్రభాకర్, కందగట్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను అందించిన బుధరావు పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు





నర్సంపేట జూలై 11 మేజర్ (న్యూస్ )సూర్య బుధరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే లాల్ సాహెబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులు నోముల కవిత యాకుబ్బి, నల్లతిగల కొమురయ్య, రామలింగ చారి భైరోజు, గుండెగాని మహేందర్, వరమ్మ,పేర్లమీద 107000 ఒక లక్ష ఎడువేయిల రూపాయల విలువగలచెక్కులు రాగ వారి కి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలోయువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్,కిసాన్ సెల్ ఖానాపూర్ మండల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్,ఖానాపూర్ మండల్ ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న (పులి) బుధరావు పేట ఎక్స ఎంపీటీసీ బిక్కి లింగమ్మ మురళి మాజీ వార్డ్ సభ్యులు గట్ల సుదర్శన్, నరగాని సమ్మయ్య, %ంఎ% చాంద్ పాషా,సీనియర్ నాయకులు లింగిడి వెంకన్న, మారగని లింగయ్య, జానీమియా,యాకూబ్ అలీ,బుధరావు పేట యూత్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ నజీర్, యూత్ నాయకులు అక్రమ్, రాధాకృష్ణ,జీలని ,పాషా,మహేష్, అస్లాం,మరియు నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టిరోడ్లతో,సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు.





## నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని వల్లబ్ నగర్ పోచమ్మ గుడి వెనుక రెండవ వీధిలో

నర్సంపేట జూలై 11 (మేజర్) న్యూస్ సూర్య – సైడ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో.గత కొన్ని సంవత్సరాల నుండి సీసీ రోడ్డు పైకి సైడ్ డ్రైనేజ్ నిరు వచ్చి.. సిసి రోడ్డు పైనే నీరు నిలవడంతో ఇరువైపులా నివసించే ప్రజలు దుర్వాసనతో,దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని మున్సిపల్ అధికారులకు డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని ఎన్నిసార్లు తెలియజేసిన స్పందించడం లేదు అని..ఎలాగైనా తమ సమస్యను తమరే పరిష్కరించాలని కాలనీ వాసులు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కి కాలనీ వాసులు తెలియజేశారు.మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే సిసి రోడ్ మీదకి డ్రైనేజీ నీరు వచ్చి నిలుస్తున్నాయని అన్నారు.సైడ్ డ్రైనేజ్ పోసేటప్పుడు మున్సిపల్ అధికారులు పర్యవేక్షించి సిసి రోడ్ ఎత్తుపల్లాలు చూసుకొని సరైన రీతిలో డ్రైనేజ్ నిర్మిస్తే ఈరోజు మేము ఇంతలా ఇబ్బంది పడే వాళ్ళు కాదు అని.– గత కొన్ని సంవత్సరాలుగా ఆ మురికి నీరులోనే మా ప్రయాణం సాగుతుంది అని కాలు తీసి కాలు వేయలేని పరిస్థితి ఉందని అన్నారు ఏ మునిసిపల్ అధికారికి తెలియజేసిన వస్తాం చేస్తాం అని చెప్పడమే జరుగుతుంది కానీ నేటి మా సమస్యకు పరిష్కారం లేదు అని అన్నారు.కావున అధికారులకు తెలియజేసి ఎలాగైనా డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయించాలని మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ. మున్సిపల్ అధికారులు తెలియజేసి త్వరలోనే సమస్యకు పరిష్కారాన్ని చూపుతానని అని అన్నారు..– రోడ్డుకు కిరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను మున్సిపాల్ సిబ్బంది చేత తొలగించడం జరిగింది అని అన్నారు..

– వర్షాకాలం కారణంగా ప్రతి గల్లీలోని సైడ్ డ్రైనేజీలో బ్లీచింగ్ పౌడర్ చల్లి.. దోమల మందు కొట్టించాలని..ప్రజలకు ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపాల్ అధికారులను కోరారు..

– మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా నర్సంపేట పట్టణంలోని రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని..పట్టణ అభివృద్ధి కోసం 40 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినది అని అన్నారు..కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన 420 హామీల మాయలో పడి..మార్పులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించినారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 1 సంవత్సరం 20 నెలలు కావస్తుంది.పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతో వారికి సంబంధించిన కొని వార్డులో మాత్రమే పనులు చేసుకున్నార– 1వ వార్డు నుండి 9వ వార్డు వరకు మంజూరైన పనులను నేటికీ ఎందుకు ప్రారంభించట్లేదని అన్నారు. మార్పులో భాగంగా 1వ వార్డు నుండి 9వ వార్డు వరకు ఆ వార్డులో నివసిస్తున్న ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేయలేదా అని అన్నారు.– కావున ఇప్పటికైనా ఆలోచన చేసి.. ప్రజలను ఇబ్బందులను గుర్తించి అట్టి పనులు వెంటనే చేపట్టాలని కోరారు.

# ఆదర్శప్రాయుడు ఆస్నాల శ్రీనివాస్ రావు



**మా జీవన ప్రయాణం సాగినంత కాలం మిమ్మల్ని మరువబోము**

**బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్**

**కడవెండి మాజీ సర్పంచ్ ఆస్నాల 7వ వర్ధంతి**

**ఆస్నాల శ్రీనివాస్ రావు స్మారక స్తూపానికి నివాళు లర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు కుటుంబ సభ్యులు**

దేవరుప్పుల జూలై 11 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆస్నాల శ్రీనివాస్ రావు 7వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఆస్నాల స్మారక స్థూపానికి బీఆర్ఎస్ శ్రేణులు వారి కుటుంబ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారి రాజకీయ జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయమని రాజకీయ నాయకులను తీర్చిదిద్దడంలో ఆస్నాల మంచి నైపుణ్యం కలవాలని వారు గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. మా జీవన ప్రయాణం కొనసాగినంత కాలం మిమ్మల్ని మరువబోమని స్మరించుకున్నారు. నివాళు లర్పించిన వారిలో వారి సతీమణి ఆస్నాల అనిత తల్లి ఆగమ్మ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మండల ప్రధాన కార్యదర్శి చింత రవి సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య మాజీ ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్ మండల కో–ఆప్షన్ సభ్యులు ఎండి మజార్ పాషా మాజీ ఉపసర్పంచ్ కాశబోయిన నగేష్ మాజీ వార్డు సభ్యులు సులుగూరి మహేష్ బస్వ వెంకన్న పాముకుంట్ల శ్రీనివాస్ మునిగాల లక్ష్మీనారాయణ దొంటిక మహేష్ బాషిపాక కుమార్ పెద్ది సత్యనారాయణ పెద్ది వెంకన్న కంమ్మంపాటి అశోక్ ధరగాని రాములు పంతం సోమయ్య కడబోయిన స్వామి బాషిపాక ఉప్పలయ్య బాషిపాక అంజయ్య కాశబోయిన మల్లేష్ భాషిపాక అశోక్ దరగాని సోమయ్య మాసంపల్లి మల్లాజీ మైనాల కిష్టయ్య మోరే గోపాల్ ఉసిరిపెల్లి కొండాజి దరగాని రాంనర్సయ్య దరగాని మైసరావు కత్తుల సుధాకర్ రాజ్ కుమార్ సుడిగెల మల్లేష్ నల్ల యాదగిరి రేషపెల్లి కృష్ణమూర్తి కొమ్ము నరసయ్య చెన్నూరి నర్సింగరావు బండి కొండయ్య మైనాల కిష్టయ్య పడమటింటి కుమార్ మైనాల రవి దరగాని కొండాజి దరగాని కృష్ణ ఇల్లందుల అనిల్ పడకంటి శ్రీకాంత్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు.

# జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



జనగామ జిల్లా ప్రతినిధి. జులై 11 (సూర్య):–జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా. ధర్మపురి శ్రీనివాస్. ఆధ్వర్యంలో బాణాపురం ఆంజనేయస్వామి గుడి లో మహా మృత్యుంజయ హెూమం చేయించడం జరిగింది. అదేవిధంగా పల్ల పార్టీ ఆఫీసులో కేక్ కటింగ్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. మరియు పల్లా అభిమానులు రక్తదానం చేయడం జరిగింది. మాజీ కౌన్సిలర్. ముస్యల దయాకర్, అనంతుల ఆంజనేయులు, ఉల్లెంగుల సందీప్, మామిడాల రాజు, తుంగ సతీష్,మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు....

## దుర్భాషలాడిన అప్పు ఇచ్చిన వ్యక్తి...

## అవమానం భరించలేక ఆత్మహత్య..



కేసముద్రం,జూలై 11:అప్పు ఇచ్చిన వ్యక్తి దుర్భాషలాడగా... అవమానం భరించలేక అప్పు తీసుకున్న వ్యక్తి క్రిమిసంహారకముందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేసముద్రం మండలంలో చోటుచేసుకుంది. శుక్రవారం ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ లోని బండ్లగూడ కు చెందిన కోమటిరెడ్డి రామకృష్ణారెడ్డి (42) గుండ్రాతి మడుగు రైల్వే స్టేషన్ నందు కీమెన్ గా విధులు నిర్వహిస్తూ కేసముద్రం స్టేషన్ లో నివాసం ఉంటున్నాడు. మృతుడు రామకృష్ణారెడ్డి కొన్ని సంవత్సరాల క్రితం నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద అప్పు తీసుకొని తీర్చక పోవడంతో అప్పు ఇచ్చిన వారు ఈనెల 9వ తేదీన రామకృష్ణ రెడ్డి ఇంటి వద్దకు వచ్చి డబ్బులు ఇవ్వాలని గొడవ చేసి, దుర్భాషలాడగా రామకృష్ణారెడ్డి మానసికంగా కృంగి, అవమానం భరించలేక డ్యూటీ నుండి వస్తూ గడ్డి మందు తాగి రాజీవ్ నగర్ తండ సమీపంలో పడి ఉన్నాడు. చికిత్స నిమిత్తం రామకృష్ణారెడ్డిని తొలుత మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా మారడంతో అక్కడనుండి హనుమకొండ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రామ కృష్ణారెడ్డి శుక్రవారం మృతి చెందినట్లు, మృతుని భార్య ప్రవంతి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. మృతునికి కుమారుడు నాగసాత్విక్ రెడ్డి ఉన్నారు.

### కల్లు విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన పోలీసులు



భీమదేవరపల్లి, జూలై 11(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కల్లు విక్రయ కేంద్రాలను ఎక్సైజ్, ముల్కనూర్ పోలీసులు శుక్రవారం సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయిబాబు మాట్లాడుతూ.. కల్తీకల్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గీతకార్మికులకు సూచించారు. ఎవరైనా కల్లు ను కల్తీ చేసి విక్రయిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న కల్లు నాణ్యతను గుర్తించేందుకు పోలీసులు నమూనాలను సేకరించారు. ఇందులో ఎక్సైజ్ ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



దేవరుప్పుల జూలై 11 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన తీగల వెంకన్న శుక్రవారం వాగు నుండి ఇసుకను తరలిస్తుండగా దేవరుప్పుల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నాడని ఇసుక లోడ్ తో ఉన్న ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ ను సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై సృజన్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా సరే అనుమతులు లేకుండా ఇసుక అక్రమ తరలింపునకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం.



42 శాతం రిజర్వేషన్ అమలుకు తీర్మానంతో కొత్తగూడలో సంబరాలు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు, సీతక్క,పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసినకాంగ్రెస్,పార్టీనాయకులు

కొత్త గూడ జూలై 11, మేజర్ న్యూస్ (సూర్య)సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల సాధన కోసం బీసీలకు 42 శాతం కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ అమలు చేస్తుందని కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీర్మానంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క పొన్నం ప్రభాకర్ లకు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాకాయలు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వజ్జ సారయ్య, మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళికలో కామారెడ్డి డిక్లరేషన్ లోబలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెరపైకి తీసుకొచ్చామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కులగనన చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని చేసేందుకు రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి ఆమోదించడంతోపాటు శాసనమండలి లో ఆమోదం చేసి కేంద్రానికి పంపారని తెలిపారు. చట్టపరంగా బలహీన వర్గాల జనాభాపరంగా హక్కులు కల్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు, బీసీ రిజర్వేషన్ పెంపు పై భారత సమాజం హర్షం వ్యక్తం చేస్తుందని, ఎన్ని కుట్రలు చేసినా రిజర్వేషన్ అమలు ఆగేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,వజ్జ సారయ్య, మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి యాదవ్, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, మాజీ ఎంపీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బానోత్ విజయా రూప్సింగ్, మాజీ వైస్ ఎంపీపీ కాలబోయిన జంపయ్య, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్, కొత్తగూడ బ్లాక్ ఉపాధ్యక్షులు కర్ర జనార్దన్ రెడ్డి, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, యూత్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి, జిల్లా యూత్ నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్ ఓబీసీ జిల్లా నాయకులు వల్లపు రంజిత్ , యూత్ ఉపాధ్యక్షులు చొప్పరి కుమార్ తదితరులు మండల అయకులు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణతోనే అభివృద్ధి

### కాకతీయ కళాశాల ప్రిన్సిపాల్ - జి .శ్రీనివాస్



వరంగల్ జులై 11 మేజర్ న్యూస్ (సూర్య)జనాభా పెరుగుదల నియంత్రణ తోనే అభివృద్ధి సాధ్యమని కళాశాల ప్రిన్సిపాల్ జి .శ్రీనివాస్ అన్నారు.ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కాకతీయ ప్రభుత్వ కళాశాలలో జూలై 11 వ తేదీన అర్థశాస్త్ర విభాగం,నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్ సంయుక్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి.ఈ సందర్భంగా విద్యార్థుల్లో జనాభా పెరుగుదల వల్ల సమాజం,ఆర్థిక వ్యవస్థపై ఏర్పడే ప్రభావాలపై అర్థశాస్త్ర ఆచార్యులు, ఎన్.ఎస్.ఎస్ సమన్వయ కర్తలు ప్రసంగించి విద్యార్థులకు అవగాహన కల్పించారు."ఆర్థికాభివృద్ధిలో మానవ వనరుల పాత్ర " అనే అంశంపై కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించారు.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జి .శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తి జనాభా నియంత్రణలో తన వంతు పాత్రను గుర్తించుకోవాలని,అర్థశాస్త్ర దృష్టికోణంలో దీని ప్రభావాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అర్థ శాస్త్రం డా. ఎం.రవీందర్,డా. ఎ.వెంకట రమణ, ఎం.వెంకన్న,డా. పి.మాలతీ లత, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.జి.శ్రీనివాస్, డా.సీతారాములు,డా.గన్ సింగ్, డా.సంధ్యారాణి,అన్ని విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీలుగ సాగుతో లాభాలెన్నో..



### పచ్చిరొట్ట పైర్లతో రెట్టింపు ప్రయోజనాలు

### స్టేషన్ ఘన్పూర్ ఏడిఏ వసంత సుగుణ

దేవరుప్పుల జూలై 11 మేజర్ న్యూస్ (సూర్య):అధిక దిగుబడుల కోసం రసాయనిక ఎరువులు మోతాదుకు మించి వాడితే దిగుబడులు పెరగక పోగా భూమిలోని పోషకాలు దెబ్బతిని నేల నిస్సారమవుతుందని స్టేషన్ ఘన్పూర్ ఏడిఏ వసంత సుగుణ తెలిపారు. శుక్రవారం దేవరుప్పుల మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో జీలుగ పంటను సందర్శించి రైతులకు పచ్చిరొట్ట ఎరువులు వాడకం ద్వారా కలిగే ప్రయోజనాల గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేంద్రీయ ఎరువుల వాడకం మంచిదని, అయితే దాని లభ్యత తగ్గిన నేపథ్యంలో పచ్చిరొట్ట పైర్ల సాగు ఉత్తమమని చెబుతున్నారు. ప్రధాన పంటల సాగుకు ముందు జీలుగ, జనుము, పిల్లిపెసర పైర్లు సాగు చేపట్టాలని సూచించారు. 50 శాతం రాయితీపై విత్తనాలు పచ్చిరొట్ట పైర్ల వల్ల నేలకు నీటిని, పోషకాలను నిలిపే సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ పైరును పూతదశలో నేలలో కలియదున్నితే అవి భూమిలో కుళ్లి విడుదల చేసే ఆమ్లాల వల్ల నేలలో మొక్కలకు పొటాష్ అందడమే గాక గాల్లోని నత్రజని నేలలో స్థిరీకరణ అవుతుందని ఆ సమయంలో ఎకరానికి 50 కిలోల సూపర్ ఫాస్పెట్ వేస్తే త్వరగా కుళ్లిపోతుందని, ప్రధాన పంటకు 50 కిలోల ఎరువును తగ్గించి వాడవచ్చని, పొలాల్లో నత్రజని తక్కువగా ఉంటే ఎకరానికి 8 కిలోల నత్రజని వేయడం వల్ల మొక్క ఏపుగా పెరుగుతుందని తెలిపారు. జనుము ఎకరానికి 16 నుండి 24 కిలోలు, జీలుగ 12 నుండి 24 కిలోలు వాడితే తగు మోతాదులో నత్రజని, భాస్వరం, పొటాష్ లభిస్తుందన్నారు. భూసారం పెరిగి చౌడు భూములూ క్రమంగా సాధారణ స్థితికి వస్తాయని ఈ విత్తనాలను 50 శాతం రాయితీపై ప్రభుత్వం సరఫరా చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి ఏవో కె. శ్రీనివాస్ రెడ్డి ఏఈఓ సాగర్ రైతులు ఇంద్రసేనారెడ్డి సురంజన్ రెడ్డి సత్యనారాయణ వెంకటయ్య యాదయ్య తదితర రైతులు పాల్గొన్నారు.